# కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం




కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి

కార్మికుల హక్కుల కోసం పార్లమెంట్‌లో పోరాడుతా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ





శనివారం 2 మే 2026 పేజీలు : 8


## కార్మికులు తమ వృత్తులలో నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.. కలెక్టరేట్లో ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం**

కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం మేడే (అంతర్జాతీయ కార్మిక దినోత్సవం) ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రపంచ అభివృద్ధికి కార్మికులే ఛోదక శక్తి అని అన్నారు. కార్మికులు అందరూ తమ తమ వృత్తులకు సంబంధించి నైపుణ్యాలు



## కార్మికులు హక్కులతో పాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్‌లో ఘనంగా మే డే వేడుకలు**

**ఆదిలాబాద్ బ్యూరో,మే 1, (ప్రజా జ్యోతి)**కార్మికులు తమ హక్కులతో పాటు చట్టాల పట్ల అవగాహ న కలిగి ఉండాలని జిల్లా కలెక్ట ర్ రాజర్షిషా అన్నారు. శుక్రవారం స్థానిక ద్వారకానగర్ లోని మేస్త్రి సంఘ భవనంలో మే డే (అంతర్జాతీయ కార్మిక దినో త్సవం) వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ఎమ్మెల్యే పాయల శంకర్ తో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, కార్మికులు తమ హక్కు లతో పాటు చట్టాల పట్ల అవ గాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ కార్మికుల సమస్యల పరిష్కా రానికి సిద్ధంగా ఉంటుందని, ముఖ్యంగా భవన నిర్మాణ, అ సంఘటిత రంగ కార్మికుల కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వ హించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మాట్లా డుతూ, సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర వెల కట్టలేనిదని కొనియాడారు. రక్తాన్ని చెమటగా మార్చి దేశాభివృద్ధికి తోడ్పడుతున్న ప్రతి కార్మికు నికి శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో కార్మికులు ఎదుర్కొన్న సమస్యలను ప్రస్తావిస్తూ, ప్రస్తుత ప్రభుత్వం కార్మికుల సంక్షేమా నికి కట్టుబడి




ఉందని హామీ ఇచ్చారు. ముఖ్యంగా కార్మికు లకు రావాల్సిన ఈఎస్ఐ, పిఎఫ్ వంటి సౌకర్యాలు సక్ర మంగా అందేలా చర్యలు తీసుకుంటామని, ప్రమాద వశాత్తు ఏదైనా జరిగితే వారి కు టుంబాలను ఆదుకునేందుకు బీమా సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. అనంతరం కార్మికు లకు శిక్షణ అందిస్తున్న పలువురు సిబ్బందికి ప్రశంసా ప త్రం, మెమెంటోను కలెక్టర్, ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ దాసరి గంగారాం, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ రాజేశ్వరి, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చందన్ కు మార్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అరుగుల అశోక్, ఐటిఐ ఏటిఓ ఆర్. శ్రీని వాస్, మేస్త్రీ సంఘం నాయకులు బండారి పోశన్న, సామల సత్యనారాయణ, రమేష్, ఇతర అధికారులు, సిబ్బంది, మేస్త్రిలు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులే సమాజ అభివృద్ధికి మూలస్థంభాలు

## కార్మికుల కష్టం వల్లే పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయి

### మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



**మంచిర్యాల, 1,మే (ప్రజా జ్యోతి) :** కార్మికులే సమాజ అభివృద్ధికి మూలస్థంభాలని,కార్మికుల కష్టం వల్లే పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కొనియాడారు. మంచిర్యాల మున్సిపల్ కార్యాలయం ఆవరణ లో శుక్రవారం 140వ మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సుకు గౌరవ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధు, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, కాంట్రాక్ట్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు సుదమల్ల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా 2019 నుంచి 2026 వరకు నస్పూర్ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించిన పీఎఫ్, ఈఎస్ఐ బకాయిలుగా ఉన్న రూ.1 కోటి 33 లక్షల చెక్కును ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చేతుల మీదుగా కార్మికులకు అందజేశారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ నిధులు విడుదల కావడం కార్మికుల్లో ఆనందాన్ని నింపింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, కార్మికులే సమాజ అభివృద్ధికి అసలైన బలమైన పునాది అని, వారి కష్టం వల్లే పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయని స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి న్యాయమైన సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.అలాగే, గతంలో ఎదురైన పీఎఫ్, ఈఎస్ఐ బకాయిల సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికుల హక్కులు పరిరక్షించబడేలా అధికారులు కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. కార్మికులకు భద్రత, సముచిత వేతనాలు, సామాజిక భద్రతా పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు.ఈ సందర్భంగా మేయర్ ధరణి మధు, డిప్యూటీ మేయర్ సల్ల రమ్యలు కూడా మాట్లాడుతూ కార్మికుల సేవలను కొనియాడారు. మున్సిపల్ కమిషనర్ అన్వేష్ కార్మికుల సమస్యల పరిష్కారానికి పరిపాలన తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ, పీఎఫ్, ఈఎస్ఐ నిధుల విడుదలకు కృషి చేసిన ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేటర్లు, యూనియన్ నాయకులు, కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగ స్ఫూర్తితో 8 గంటల పని దినాన్ని కాపాడుకుందాం

## కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడుదాం

### భూపాల్, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయు) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు

### మే డే సందర్భంగా సీఐటీయు జెండా ఆవిష్కరణ



**మంచిర్యాల, 1 మే (ప్రజా జ్యోతి):**అమరవీరుల త్యాగ స్ఫూర్తితో 8 గంటల పని దినాన్ని కాపాడుకోవాలని, కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్స్ రద్దు కోసం కార్మికులు పోరాటం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయు) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భూపాల్ పిలుపునిచ్చారు.మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌లోని సీఐటీయు కార్యాలయం వద్ద మే డే పోరాట దీక్ష దినం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో భూపాల్ ముఖ్య అతిథిగా పాల్గొని సీఐటీయు జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, 1886లో అమెరికాలోని చికాగో నగరంలోని హె మార్కెట్ వద్ద కార్మికులు 8 గంటల పని దినం కోసం చేసిన పోరాటంలో పోలీసులు జరిపిన కాల్పుల్లో ఏడుగురు కార్మికులు అమరులయ్యారని, వారి త్యాగ ఫలితంగానే మే డే ఆవిర్భవించిందని తెలిపారు.ప్రస్తుతం కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించే విధంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్పొరేట్లు మరియు పెట్టుబడిదారులకు అనుకూలంగా 4 లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందని విమర్శించారు. ఈ కోడ్స్ అమలైతే కార్మికుల సంఘటిత పోరాట హక్కు, సమ్మె హక్కు, సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు, బేరసరాలు చేసే హక్కు వంటి ప్రాథమిక హక్కులు దెబ్బతింటాయని, ఉద్యోగ భద్రత తగ్గిపోవడంతో పాటు అనేక సౌకర్యాలు కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు.బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని భూపాల్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయు జనరల్ సెక్రటరీ తుమ్మల రాజారెడ్డి, జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, రామగుండం నాయకులు శివరాంరెడ్డి, మహేష్, శ్రీరాంపూర్ బ్రాంచ్ అధ్యక్షులు గుల్ల బాలాజీ, బ్రాంచ్ కార్యదర్శి కస్తూరి చంద్రశేఖర్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంగళ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సాయిల శ్రీనివాస్, తోడే సుధాకర్, మేల్లం శ్రీధర్, శ్రీపతి బానేష్, బోడకుంట శంకర్, సమ్మయ్య, సందీప్, రమేష్, రాజయ్య, ప్రతాప్, మిడివెల్లి శ్రీనివాస్, ప్రవీన్ తదితర నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయంలో ఘనంగా మేడే దినోత్సవం



**మంచిర్యాల, 1,మే (ప్రజా జ్యోతి):**మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం యూనియన్ కార్యాలయంలో 140 వ మేడే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చికాగో అమరవీరుల స్ఫూర్తితో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్ర జెండాను ఆవిష్కరించి కార్మికుల ఐక్యతను ప్రతిబింబించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ రావు లు మాట్లాడారు.మేడే ప్రాముఖ్యతను వివరించారు. కేంద్ర ప్రభుత్వం గతంలో అమల్లో ఉన్న 44 కార్మిక చట్టాలను 29గా, అనంతరం వాటిని నాలుగు కార్మిక కోడ్‌లుగా మార్చడం కార్మిక హక్కులకు విరుద్ధమన్నారు. ఈ నాలుగు కోడ్‌లను రద్దు చేసే వరకు కార్మిక వర్గం ఐక్యంగా పోరాటం కొనసాగించాలని పిలుపు నిచ్చారు. అలాగే కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న ప్రభుత్వాలు యాజమాన్యాలపై నిరసనలు కొనసాగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు పొగాకు రమేష్, అన్వేష్ రెడ్డి, నస్పూర్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి మెరుగు పవన్, శ్రీరాంపూర్ ఏరియా సెక్రటరీలు గొర్ల సంతోష్, తొంగల రమేష్, దేవేందర్, తిరుపతిరావు, జగదీష్, గడ్డం మల్లన్న, రాజు నాయక్, జైపాల్ రెడ్డి, తీగల వెంకటరెడ్డి, దుర్గం రవి, ధరణి దేవేందర్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.ఈ వేడుకలు కార్మికుల్లో నూతనోత్సాహాన్ని నింపి, ఐక్యతే శక్తిని చాటింది.

# కార్మికుల శక్తే దేశ అభివృద్ధికి పునాది

మంత్రి వివేక్ వెంకటస్వామి




**మంచిర్యాల, 1,మే (ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని కార్మికులకు మంత్రి వివేక్ వెంకటస్వామి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి కార్మికుల శక్తి పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్మికుల శ్రమ, త్యాగం, కృషి వల్లనే అన్ని రంగాలు పురోగమిస్తు న్నాయని మంత్రి అన్నారు.గతంలో కార్మికులు ఎదుర్కొన్న అన్యాయాలను గుర్తుచేసుకుంటూ, ప్రస్తుతం వారు సాధించిన హక్కులు ఎంతో విలువైనవని మంత్రి తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. కార్మికులకు సరైన వేతనాలు, భద్రత, ఆరోగ్య సదుపాయా లు కల్పించడంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి కార్మికులకు అండగా నిలుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కార్మికులు ఐక్యంగా ముందుకు సాగి దేశ నిర్మాణంలో మరింత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

## కార్మికుల హక్కులకు కాంగ్రెస్ భరోసా

**ఆసిఫాబాద్‌లో ఘనంగా మేడే వేడుకలు**



**ఆసిఫాబాద్, మే 1 ప్రజా జ్యోతి** అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆసిఫాబాద్ బస్ స్టేషన్‌లో శుక్రవారం మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ముఖ్య అతిథిగా హాజరై జెండా ఎగురవేశారు. నియోజకవర్గ ఇంచార్జి అజ్మీర శ్యామ్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఇరుకుల మంగ, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ అబ్దుల్లా, ఆర్టీసీ కార్మికులు కార్యక్రమంలో పాల్గొన్నారు. సుగుణక్క మాట్లాడుతూ చికాగో కార్మికుల పోరాట ఫలితమే మేడే అని గుర్తు చేశారు. ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని హామీ ఇచ్చారు. కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. దేశాభివృద్ధిలో కార్మికుల శ్రమ వెలలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో డీసీసీ నాయకులు తారీక్, భీమ్ రావ్, చిన్న మల్లేష్, సిడాం తిరుపతి, నాంపెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు పి ఎఫ్ చెక్కులు

## 1 కోటి 33 లక్షల పంపిణీ

**140వ మేడే వేడుకల్లో పాల్గొన్న మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు**





**మంచిర్యాల, 1, మే (ప్రజా జ్యోతి ):** మంచిర్యాల నియోజకవర్గం లో ప్రపంచ కార్మికుల దినోత్స వాన్ని పురస్కరించుకుని శుక్రవారం మంచిర్యాల మున్సిపల్ కా ర్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 140వ మేడే వేడుకల ను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావు మున్సిపల్ కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు మాట్లాడుతూ, “పట్టణాల అభివృద్ధికి కార్మికులే వెన్నెముకలంటూ, వారి కష్టం లేకుండా నగరాలు ముందుకు సాగవు. ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, వారి హక్కులు, భద్రత కోసం అవసరమైన అన్ని చర్యలు తీసు కుంటుందని తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మున్సిపల్ కార్మికులకు పి.ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 1.33 కోట్లు (కోటి ముప్పై మూడు లక్షలు) విలువైన చెక్కులను కార్మికులకు అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమం కార్మికుల్లో ఆనందాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి.అన్వే ష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి**

**కార్మికుల హక్కుల కోసం పార్లమెంట్‌లో పోరాడుతా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**




**మంచిర్యాల, 1 మే (ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా రాష్ట్ర కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి కార్మికుల హక్కులు, సంక్షేమంపై ప్రభుత్వ కట్టుబాటును స్పష్టం చేశారు. గతంలో కార్మికులు అధిక పని గంటలు, కనీస వేతనాల లేమి, భద్రతా లోపాలు వంటి అనేక సమస్యలను ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. అణిచివేతకు గురైన కార్మికుల కోసం పూర్వ నాయకులు పోరాటాలు చేసి హక్కులను సాధించారని తెలిపారు. తన తండ్రి, మాజీ కేంద్ర మంత్రి కాకా వెంకటస్వామి కార్మిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో కార్మిక ఉద్యమాలు బలంగా సాగాయని, ప్రస్తుతం యాజమాన్యాలు--కార్మికులు పరస్పర సహకారంతో ముందుకు సాగే పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. 2047 నాటికి దేశాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలంటే సమిష్టి కృషి అవసరమని, ముఖ్యంగా కార్మికులకు నైపుణ్య శిక్షణ కీలకమని అన్నారు. రాష్ట్రంలో 120 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల (ఏటీసీలు) ద్వారా సుమారు 20 వేల మంది యువతకు శిక్షణ అందిస్తున్నామని, కార్మికుల పిల్లలకు ప్రత్యేక అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన కోర్సులు ప్రవేశపెట్టి ఉత్పాదకత పెంపుపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి బడ్జెట్‌లో కార్మిక శాఖకు 90 కోట్లు కేటాయించినట్లు వివరించారు. టామ్‌కామ్ ద్వారా యువతకు శిక్షణ ఇచ్చి జర్మనీ వంటి దేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. నిర్మాణ కార్మికుల ఇన్సూరెన్స్‌ను 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. హమాలీల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాహుల్ గాంధీ ఆలోచనల మేరకు తెలంగాణ ప్రభుత్వం గిగ్ మరియు ప్లాట్‌ఫామ్ ఆధారిత కార్మికులకు చట్టబద్ధ రక్షణ కల్పించే ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చినట్లు మంత్రి వివరించారు. ఈఎస్ఐ ద్వారా కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, వాటిని మరింత విస్తరించేందుకు కృషి కొనసాగుతోందన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, కార్మికుల హక్కుల కోసం డా. బి. ఆర్. అంబేద్కర్ రాజ్యాంగంలో ప్రాముఖ్యత ఇచ్చారని గుర్తుచేశారు. 8 గంటల పని విధానాన్ని ప్రోత్సహించిన అంబేద్కర్ ఆలోచనలు ఇప్పటికీ మార్గదర్శకమని అన్నారు. కాకా వెంకటస్వామి కార్మికులు, సింగరేణి కార్మికుల కోసం చేసిన సేవలను స్మరించారు. ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, “కార్మికుల చెమటతోనే దేశం నడుస్తోంది. వారికి గౌరవం, భద్రత, హక్కులు కల్పించడం ప్రభుత్వాల ప్రథమ కర్తవ్యం. పేద, మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చే కార్మిక యువతకు నైపుణ్య శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడం కాలానుగుణ అవసరం” అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఏటీసీల ద్వారా గ్రామీణ యువతకు ఆధునిక సాంకేతిక శిక్షణ అందుతుందని, ఇది వలసలను తగ్గించడంలో సహాయపడుతుందని తెలిపారు. గిగ్ వర్కర్లు, నిర్మాణ కార్మికులు, హమాలీలు, సింగరేణి కార్మికుల సమస్యలను పార్లమెంట్‌లో బలంగా వినిపిస్తానని హామీ ఇచ్చారు. కార్మికుల పిల్లలకు విద్య, నైపుణ్య, ఉపాధి రంగాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఎంపీ గడ్డం వంశీ కృష్ణ తెలిపారు.

# మనిషికి సంతోషమే నిజమైన సంపద.

**బుద్ధ మహాసభ జిల్లా ఉప అధ్యక్షుడు ఆర్ల రమేష్.**



**జన్నారం,మే1(ప్రజాజ్యోతి)**మనిషికి సంతోషమే నిజమైన సంపద అని, బుద్ధ మహాసభ నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ల రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో, 2070 వ బుద్ధ జయంతి సందర్భంగా, కరపత్రాలను విడుదల చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మనిషిని మనిషిగా చూసింది బౌద్ధం, జ్ఞాన దీపంతో, మనిషి ఎంత సంతోషంగా ఉన్న మానసిక ప్రశాంతతో జీవించగలిగితే అదే మానిపి యొక్క నిజమైన సంపద అన్నారు. ఇది కేవలం విపస్సని తోనే సాధ్యం అన్నారు . బౌద్ధం మనిషిని దుఃఖ విముక్తి గావించి నిజమైన సంతోషం మానసిక ఉల్లాసం వైపు సుఖ జీవన విధానాన్ని కొనసాగింప జేస్తుందన్నారు . అందుకే కీ॥ పూర్వం 3000 సం॥ నుండి ఎన్నో విజయపజయాలు ఎదుర్కొని నేటికి ప్రపంచంలో సజీవంగా మానవ సమూహంలో నిలించి ప్రపంచ శాంతి స్థాపన బౌద్ధం ద్వార మాత్రమే సాధ్యం అని నిరూపించిందన్నారు. “సబ్బ పాపస్య ఆకరణం కుశలస్య ఉపసంపద- సచిత్త పరయోదపనం ఎతాను బుద్ధ శాసనం అంటు”. ”అప్పదీపోభవ” అన్నది బౌద్ధం.అంటు మనిషిని మేల్కొలిపింది బౌద్ధం. మనిషికి కొట్లాది ఆస్తి ఉన్న- దన ధన్యాలు ఉన్న అందం ఉన్న- శక్తి పరాక్రమాలు ఉన్న- బలం బలగం ఉన్న- అంగబలం ఉన్న మనిషి దుఃఖం నుండి విముక్తి పొందలేదన్నారు. సనాతనం నుండి నేటి వరకు గడిచిన కాలగమణం నుండి మానవ సమాజం నేర్పిన నీతి ఇది అన్నారు. అపారమైన మేదోమధనం సత్సంగ క్రియా విధానం కఠోర నియమం తరువాత త్రిశరణ్-పంచశీల్- అష్టాంగ మార్గం ద్వారా మానవుడు దుఃఖం ని జయించి మానసిక ఆనందాన్ని పొందగలగున్నది బౌద్ధం అన్నారు. ప్రతి ఒక్కరు బౌద్ధాన్ని అనుసరించాలని కోరారు. బౌద్ధ సమాజాన్ని స్థాపించడానికి ప్రతి ఒక్కరు పూనుకోవాలన్నారు. కార్యక్రమంలో సమతా సైనిక్ దాల్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు మునేసుల శైలేందర్, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు తౌటు సంజీవ్, నాయకులు సముద్రాల దాసు పాల్గొన్నారు.

# నాలుగు దశాబ్దాల కార్మిక నేత శంకర్రావుకు తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మక "శ్రమ శక్తి అవార్డు"

**కార్మిక శాఖ మంత్రి వివేక్ నుంచి శ్రమశక్తి అవార్డు స్వీకరణ**



**మంచిర్యాల,1, మే (ప్రజా జ్యోతి):** నాలుగు దశాబ్దాల కార్మిక నేత శంకర్రావుకు తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మక "శ్రమ శక్తి అవార్డు"ను హైదరాబాదులో జరిగిన అవార్డుల ప్రధానం కార్యక్రమంలో శుక్రవారం కార్మిక శాఖ మంత్రి వివేక్ నుంచి శ్రమశక్తి అవార్డును స్వీకరించారు.కార్మికులకు నాలుగు దశాబ్దాలుగా నిస్వార్థ సేవలు అందిస్తున్న ప్రముఖ కార్మిక నాయకుడు జెట్టి శంకర్రావు తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మక "శ్రమ శక్తి అవార్డు" అందుకోవడం పట్ల ఐఎన్టీయూసీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక శుభాభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శంకర్రావు తన సంతోషాన్ని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ, తాను ఈ స్థాయికి రావడానికి సహకరించిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆర్.డి. చంద్రశేఖర్, డాక్టర్ బి. జనక్ ప్రసాద్, ఏఐసిసి సభ్యులు, ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, ఐఎన్టీయూసీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రీరాంపూర్ కార్మికులు, స్నేహితులు, మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. జెట్టి శంకర్రావు 1967 ఏప్రిల్ 14న బెల్లంపల్లిలో సింగరేణి ఉద్యోగి శ్రీ జెట్టి సీతారామస్వామి, శ్రీమతి విజయలక్ష్మి దంపతులకు జన్మించారు. బాల్య విద్యను బెల్లంపల్లిలోని శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో ప్రారంభించి, సిఎస్ఐ హైస్కూల్‌లో 1982లో పదవ తరగతి పూర్తి చేశారు. అనంతరం 1982-84 మధ్య వరంగల్‌లో ఐటిఐ పూర్తి చేసి, 1985లో సింగరేణి సంస్థలో ట్రేడ్స్‌మెన్‌గా ఎంపికై బెల్లంపల్లి మార్గన్ పిట్ 44 గనిలో విధులు ప్రారంభించారు. 1987లో బదిలీపై శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పి 3 3ఏ గనిలో చేరి కార్మికులకు సేవలు కొనసాగించారు. విద్యార్థి దశ నుంచే ఎన్ఎస్‌యూఐలో చురుకుగా పాల్గొన్న ఆయన, 1985లో ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి. సంజీవరెడ్డి సారథ్యంలో యూనియన్‌లో చేరి పలు కీలక బాధ్యతలు నిర్వహించారు. ఎస్ఆర్పి-3 గని ఫిట్ సెక్రటరీగా ప్రారంభమైన ఆయన ప్రయాణం బ్రాంచ్ కార్యదర్శి, వైస్ ప్రెసిడెంట్, కేంద్ర కార్యదర్శి, కేంద్ర సీనియర్ వైస్ ప్రెసిడెంట్ స్థాయిలకు ఎదిగి, కార్పొరేట్ స్థాయి చర్చల ప్రతినిధిగా కొనసాగారు. ప్రస్తుతం జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా, కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షుడిగా కొనసాగుతు న్నారు.యువతను ప్రోత్సహించడంలో భాగంగా నస్పూర్‌లో ఐఎన్టీయూసీ కార్యాలయం నిర్మాణం చేపట్టి, వ్యాయామశాల ఏర్పాటు చేయడం ద్వారా ఆదర్శంగా నిలిచారు. 1995లో నస్పూర్ ఎంపిపిటిసి సభ్యుడిగా ఎన్నికై ప్రజాసేవలోనూ తన ముద్ర వేశారు.సింగరేణి సంస్థలో ట్రేడ్స్‌మెన్ అప్రెంటిస్‌గా చేరిన యువతకు శిక్షణ అందించి నైపుణ్యమైన టెక్నీషియన్లుగా తీర్చిదిద్దడంలో ఆయన చేసిన కృషి ప్రశంసనీయం. ఆయన సేవలను గుర్తించి సింగరేణి సంస్థ పలు సందర్భాల్లో ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసలు అందించింది. దేశవ్యాప్తంగా జరిగిన యూనియన్ సమావేశాలు, కాంగ్రెస్ పార్టీ ప్లీనరీలకు హాజరై కార్మిక చట్టాలు, సంక్షేమం, వేతనాలు, ఆర్థిక అంశాలపై లోతైన అవగాహనతో గత 40 సంవత్సరాలుగా కార్మికులకు సేవలు అందిస్తున్నారు.ఆయన సేవలను గుర్తించిన ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేతనాల సలహా బోర్డు చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ సిఫారసుతో తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మక "శ్రమ శక్తి అవార్డు"ను ప్రదానం చేసింది.ఈ సందర్భంగా శంకర్రావు తన సంతోషాన్ని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ, తాను ఈ స్థాయికి రావడానికి సహకరించిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆర్.డి. చంద్రశేఖర్, డాక్టర్ బి. జనక్ ప్రసాద్, ఏఐసిసి సభ్యులు, ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, ఐఎన్టీయూసీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రీరాంపూర్ కార్మికులు, స్నేహితులు, మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# చిన్నారుల రక్షణకు బాలభరోసా శిబిరం



**మంచిర్యాలరూరల్ మే01(ప్రజాజ్యోతి)**దమంచిర్యాల జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న "బాల భరోసా" కార్యక్రమం కింద జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక అవగాహన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రారంభించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖతో పాటుగా జిల్లా సంక్షేమ శాఖల సమన్వయంతో ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 974 అంగన్వాడీ కేంద్రాలను ఆర్బీఎస్కే వైద్య బృందాలు సందర్శించి సుమారు 38వేల 700 మంది పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అందులో 21 మంది పిల్లలను ప్రత్యేక వైద్యం అవసరమని గుర్తించి, వారికి సూపర్ స్పెషాలిటీ వైద్యులచే చికిత్స అందిస్తున్నామని వెల్లడించారు.శిబిరంలో ముఖ్యంగా స్పీచ్ థెరపీ, చెవి-ముక్కు-గొంతు సమస్యలు, మానసిక ఆరోగ్య సమస్యలు, నరాల సంబంధిత వ్యాధులు, పోషకాహార లోపం వల్ల వచ్చే సమస్యలు మరియు వయస్సుకు తగ్గ అభివృద్ధి లేని పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించారు. చిన్నారులకు నిపుణులైన వైద్యులు సేవలు అందించడం జరిగింది అని తెలిపారు.పిల్లల ఆరోగ్యం, మానసిక అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. వ్యాధులు రాకముందే గుర్తించి నివారణ చర్యలు తీసుకోవడం, అవగాహన పెంపొందించడం అవసరమని సూచించారు.పిల్లల ఎదుగుదలలో లోపాలను తొలిదశలోనే గుర్తించడం ద్వారా అంగవైకల్యాన్ని నివారించవచ్చని తెలిపారు. అలాగే అన్ని రకాల వ్యాక్సినేషన్లను సమయానికి, సరైన మోతాదులో ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా 14 సంవత్సరాలు నిండిన బాలికలకు హెచ్పీవీ వ్యాక్సిన్ అందించడం ద్వారా క్యాన్సర్‌ను నిర్మూలన జరిగితుందని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.అనిత, జిల్లా ఆసుపత్రి సమన్వయకర్త డా.వేదవ్యాస్, జిల్లా సంక్షేమ అధికారి శ్రీ రౌఫ్ ఖాన్ ,మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, సిడిపిఓలు, అంగన్వాడీ,ఆశా కార్యకర్తలు, ఆర్బీఎస్కే సిబ్బంది, బాలల సంరక్షణ విభాగం ప్రతినిధులు పాల్గొన్నారు.డాక్టర్ శ్రీధర్,డాక్టర్ సునీల్,డాక్టర్ రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గూడెం గుట్టలో భక్తుల సందడి

**వైశాఖ పౌర్ణమి పురస్కరించుకుని భారీగా తరలివచ్చిన జనం**



**దండేపల్లి, మే 1(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం గూడెం గుట్టలోని శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం శుక్రవారం భక్తులతో కిక్కిరిసిపోయింది. వైశాఖ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని వివిధ జిల్లాల నుంచి వేలాదిమంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. పౌర్ణమి కావడంతో ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి నెలకొంది. సుమారు 230 జంటలు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను భక్తిశ్రద్ధలతో ఆచరించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ఆలయ పరిసరాల్లోనే వంటలు చేసుకుని మొక్కు లు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈఓ సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది విస్తృత ఏర్పాట్లు చేశారు.భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు, తాగునీరు, వాహనాల పార్కింగ్ క్రమబద్ధీకరణ వంటి చర్యలు చేపట్టారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లడ్డూ, పులిహోర ప్రసాదాల విక్రయాలు జరిగాయి. కాగా, కరీంనగర్‌కు చెందిన దాతలు శ్రీ వెల్లండి కనకయ్య-విజయ, శ్రీ వెల్లండి శ్రీకాంత్-స్రవంతి కుటుంబ సభ్యులు భక్తుల కోసం భారీగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## బాంబర గ్రామంలో విద్యుత్ వ్యవస్థ అస్తవ్యస్తం అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం



**కొమురం భీం జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ మే 01** వాంకిడి మండలంలోని బాంబర గ్రామపంచాయతీలో విద్యుత్ సరఫరా పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఎల్సీ (లోడ్ కంట్రోల్) పేరుతో ఎలాంటి నియమాలు లేకుండా, ఇష్టారాజ్యంగా విద్యుత్ నిలిపివేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.సమస్యలు ఎదురైనప్పుడు, జూలకు పలుమార్లు సమాచారం అందించినప్పటికీ, వారు పట్టించుకోకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు బాధ్యత వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం తీవ్ర విమర్శలకు గురవుతోంది.ఇక లైన్మెన్ బలగం శ్రీనివాస్ ప్రవర్తనపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలతో అనుచితంగా మాట్లాడడం, సమస్యలను పట్టించుకోకపోవడం సహించలేనిదని హెచ్చరిస్తున్నారు.ఇలాంటి నిర్లక్ష్య ధోరణి కొనసాగితే పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగాల్సి వస్తుందని గ్రామస్తులు స్పష్టం చేశారు. వెంటనే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకొని, విద్యుత్ సరఫరాను సక్రమంగా నిర్వహించకపోతే పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారే అవకాశముందని హెచ్చరించారు.

# కార్మిక సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పథకాల అమలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

### జిల్లాలోని కార్మికుల భద్రత, హక్కులను కాపాడడం కోసము ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది






**మంచిర్యాల, 1, మే (ప్రజా జ్యోతి):** కార్మిక సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంచిర్యాల జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమా వేశ మందిరంలో శుక్రవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన మే డే వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల నగరపాలక సంస్థ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ దుర్గం క్రాంతి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కార్మికుల సంక్షేమంలో భాగంగా మే డేను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్మికుల దినోత్సవం ప్రతి కార్మికుడు గర్వపడవలసిన రోజు అని అన్నారు. జిల్లాలోని అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో ప్రమాద రీత్యా మరణించిన 102 మంది కార్మికుల కుటుంబాలకు సుమారు 60 కోట్ల రూపాయలు, సహజ మరణం పొందిన 223 మంది కార్మికుల కుటుంబాలకు సుమారు 24 కోట్ల రూపాయలు, పెళ్లి ప్రోత్సాహం కింద 993 మందికి సుమారు 30 కోట్ల రూపాయలు, ప్రసూతి ప్రోత్సాహం కింద 1,646 మందికి సుమారు 49 కోట్ల రూపాయలు, దివ్యాంగత్వం పొందిన వారికి సుమారు 68 కోట్ల రూపాయలు అందజేయ డం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 2 నుంచి 10వ వరకు మే డే వార్షికోత్సవాల్లో భాగంగా కార్మిక శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బాల కార్మికులకు సంబంధించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించడం జరుగుతుం దని, నైపుణ్యం లేని కార్మికుల నైపుణ్యం పెంపొందించేందుకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా తర్ఫీదు ఇవ్వడం జరుగు తుందని, అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లు, పారిశ్రామిక శిక్షణ సంస్థల ద్వారా నైపుణ్యాలను మెరుగుపరచడం జరుగుతుందని వివరించారు. మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, జిల్లాలోని కార్మికుల భద్రత, హక్కులను కాపాడడం కోసము ప్రభుత్వం చర్యలు తీసుకుంటు న్నదని తెలిపారు. జిల్లాలో త్వరలోనే ఈఎస్ఐ ఆసుపత్రి మంజూరు అయ్యేలా కృషి చేయడం జరుగుతుందని, అసంఘటిత కార్మికులు మరణించినప్పుడు వారి కుటుంబానికి ఇచ్చే నగదును 15 లక్షల రూపాయలకు పెంచేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ద్వారా సింగరేణిలోని ఒప్పంద కార్మికులకు 5 వేల రూపాయల బోనస్ ఇవ్వడం జరిగిందని, 2 లక్షల 50 వేల రూపాయల లోపు ఆదాయం ఉన్న సింగరేణి రిటైర్డ్ కార్మికులకు ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆహార భద్రత, విద్య ప్రతి ఒక్కరికి అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, కార్మికులు, రైతులకు ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అనంతరం కార్మిక శాఖకు చెందిన బి. సత్యనారాయణ, ఉపాధి కల్పన క్రింద వై. రమేష్ (ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్), ఉత్తమ ఎస్టాబ్లిష్మెంట్ క్రింద ఓరియంట్ సిమెంట్--దేవాపూర్, ప్రత్యేక కేటగిరీ (బాల కార్మిక) క్రింద శివాజీ (7వ తరగతి విద్యార్థి, జడ్.పి.హెచ్.ఎస్ టేకుల బస్తి, బెల్లంపల్లి)లకు అవార్డులు అందజేశారు. తదనంతరం జిల్లాలోని 16 మండలాలకు ఎంఎన్ ఆర్ఈజీఎస్ పనుల కోసం పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మంజూరు చేసిన కంప్యూటర్లను మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గూడెంలో ఆధ్యాత్మిక హేల..
# 1360 మంది హనుమాన్ మాలధారణ



**దండెపల్లి, మే 1(ప్రజాజ్యోతి):** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి అనుబంధ ఆలయమైన ఆంజ నేయ స్వామి సన్నిధిలో శుక్రవారం భక్తజన సందోహంతో కిక్కిరిసిపో యింది. హనుమాన్ క్షేత్రంలో భారీ ఎత్తున మాలధారణ కార్యక్రమం నిర్వహించారు. ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన సుమారు 1,360 మంది భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో హనుమాన్ దీక్షను చేపట్టారు. తెల్లవారుజాము నుంచే భక్తులు గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి, కేసరి వర్ణ వస్త్రధారణతో స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకుల మంత్రోచ్ఛారణల మధ్య మాలలను ధరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణ మంతా 'జై శ్రీరామ్', 'జై భజరంగబలి' నినాదాలతో మారుమోగింది.

## ఘనంగా దివాకరన్న పెరుగన్నం ప్రారంభోత్సవం



**మంచిర్యాల, 1, మే (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో నడిపెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివాకరన్న పెరు గన్నం కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్ర మాన్ని ట్రస్ట్ చైర్మన్ మరియు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేయడం తన ముఖ్య లక్ష్యమని, అవసరమైన వారికి అన్నదానం చేయడం ద్వారా సమాజంలో మానవత్వాన్ని పెంపొందించా లనే ఉద్దేశంతో ఈ కార్య క్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, బీఆర్ఎస్ మంచిర్యాల పార్టీ మాజీ అధ్యక్షులు గాదె సత్యం, నస్పూర్ పట్టణ మాజీ అధ్యక్షులు అక్కూరి సుబ్బన్న, కార్పొరేటర్లు గుమ్మడి శ్రీనివాస్, అబ్దుల్ సత్తార్, పెట్టాం స్వరూప-లక్ష్మణ్, నాయకులు గోగుల రవీందర్ రెడ్డి, మంచిర్యాల మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అంకం నరేష్, టిబీజీకేఎస్ నాయకులు కేతేరెడ్డి సురేందర్ రెడ్డి తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కార్మికుల ఐక్యతకు నిదర్శనం... ఈ మేడే

**మంచిర్యాలలో ఘనంగా 140వ మేడే ర్యాలీ**

**కార్మికుల కష్టమే అభివృద్ధికి పునాది**



**మంచిర్యాల, 1, మే (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా కేంద్రంలో 140వ అంతర్జాతీ య కార్మిక దినోత్సవం (మేడే) వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీని నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీ డప్పు వాయిద్యాలు, పాటలు, నృత్యాలతో ఉత్సాహభరితంగా సాగి ప్రజలను ఆకట్టుకుంది. కార్మికులు ఐక్యతను ప్రతిబింబిస్తూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ర్యాలీ సందర్భంగా కార్మిక అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ వారి త్యాగాలను స్మరించుకున్నారు. కార్మిక హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం పోరాటం కొనసాగించా లని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు సుదమల్ల హరికృష్ణ, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కార్పొరేటర్లు రాచకొండ గోపాల్ రావు, ఆశయ, వెంకటి, అశోక్ సాగర్, శ్రీనివాస్, లింగన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు సుదమల్ల హరికృష్ణ మాట్లాడుతూ, "కార్మికుల కష్టమే సమాజ అభివృద్ధికి పునాది. పట్టణాల అభివృద్ధి వెనుక వారి నిరంతర శ్రమ ఉంది. కార్మికుల సంక్షేమం కోసం సంఘం ఎల్లప్పుడూ కృషి చేస్తుంది" అని తెలిపారు. మేయర్ ధర్ని మధుకర్ మాట్లాడుతూ, "మున్సిపల్ కార్మికులు నగర పరిశుభ్రత, అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నా రు. వారి సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక దృష్టి సారిస్తోంది. కార్మికుల హక్కులు కాపాడేందుకు తగిన చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు. ఈ ర్యాలీ అనంతరం నిర్వహించిన సమావేశంలో కార్మికుల వేతనాలు, భద్రత, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై చర్చించారు. సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుం టామని నాయకులు తెలిపారు. మొత్తం కార్యక్రమం కార్మిక ఐక్యత ను ప్రతిబింబి స్తూ ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

# ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం

## పాల్గొన్న కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు లబ్ధిదారులకు శుభాకాంక్షలు

**మంచిర్యాల,1 ,మే ( ప్రజా జ్యోతి ):**మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 55వ డివిజన్ మరియు 1వ డివిజన్‌లలో నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాన్ని శుక్రవారంఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సతీమణి, జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు పాల్గొని ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీమతి సురేఖ ప్రేమ్ సాగర్ రావును నిర్వాహకులు శాలువాతో సత్కరించారు.అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ, తమకు ఇందిరమ్మ ఇళ్లను అందించినందుకు



ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, సురేఖ ప్రేమ్ సాగర్ రావులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 700 దేశీ దారు బాటిళ్ల స్వాధీనం ఇద్దరు నిందితుల అరెస్ట్

## అక్రమ మద్యం రవాణా విక్రయాలపై చట్టపరమైన చర్యలు

## కాగజ్నగర్ రూరల్ సిఐ కుమారస్వామి

**మే 1, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:**.కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని కాగజ్ నగర్ మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో 700 దేశీ దారు బాటిల్లను పట్టుకొని స్వాధీనం చేసి నిందితుల ను అదుపులు తీసుకున్న కాగజ్నగర్ పోలీసులు. అక్రమ మద్యం రవాణా విక్రయాలకు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కాగజ్నగర్ రూరల్ సిఐ కుమార స్వామి హెచ్చరించారు. అనంతరం కాగజ్‌నగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, కాగజ్ నగర్ సబ్ ఇన్స్పెక్టర్ సందీప్ కుమార్ తో కలిసి వివరాలు వెల్లడించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం, కాగజ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో, 700 దేశీ దారు బాటిళ్లను స్వాధీనంచేసుకుని ఇద్దరు నిందితులను అదుపులో కి తీసుకున్నామని అన్నారు.వివరాలలోకి వెళ్తే, దాదానగర్ గ్రామంలోని పోచమ్మ గుడి సమీపంలో శుక్రవారం ఉదయం సుమారు 08:00 గంటల సమయం లో సిర్పూర్-(టి) నుండి కాగజ్‌నగర్ వైపు వస్తున్న ఎంహెచ్ 34 సిజి 4729 నంబర్ గల టీవీఎస్ స్కూటీ అనుమానాస్పదం గా కనిపించడంతో పోలీసులు ఆపి తనిఖీ చేశారు. వాహనంలోని వ్యక్తులు సరైన పత్రాలు చూపించలేకపోవడంతో వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ తనిఖీ లో మూడు ప్లాస్టిక్ సంచు ల్లో మొత్తం 700 "రాకెట్ దేశీ దారు" (ప్రతి ఒక్కటి 90 మి.లీ.) బాటిళ్లు ఉన్నట్లు గుర్తించారు. మొత్తం 63 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకోగా, దాని మార్కెట్ విలువ సుమారు రూ.25,200/ రూపాయలు ఉంటుందని అంచనా వేశారు. ఇద్దరు నిందితుల వివరాలు ఈ క్రింది విధం గా ఉన్నట్లు తెలిపారు. కాగజ్నగర్ మండలం అశోక్ నగర్ కు చెందిన



(1)రెడ్డి సాయి కుమార్ (28 సం॥), అదేవిధంగా కాగజ్ నగర్ మండలం సుభాష్ నగర్ కాలనీకి చెందిన (2)నీటూరి సురేష్ (22 సం॥), లను అదుపు లో తీసుకొని విచారించి నట్లు తెలిపారు.ప్రాథమిక విచారణలో, నిందితులు మహారాష్ట్ర రాష్ట్రంలో తక్కువ ధరకు మద్యం కొనుగోలు చేసి, కాగజ్‌నగర్ ప్రాంతంలో అధిక ధరకు అక్రమంగా విక్రయించి లాభం పొందాలనే ఉద్దేశంతో తరలిస్తున్నట్లు వెల్లడైంది.అని అన్నారు.ఈ కేసులో దేశిదారుమద్యంతో పాటు వాహనాన్ని స్వాధీనం చేసుకుని, నిందితులను అరెస్ట్ చేసి తదుపరి చట్ట పరమైనచర్యలుచేపట్టడం జరుగుతోందని రూరల్ సీఐ కుమార స్వామి తెలిపారు.అక్రమ మద్యం రవాణా లేదా విక్రయాలపై సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కు లేదా డయల్ 100కు తెలియజేయా లని పోలీసులు ప్రజలను విజ్ఞప్తిచేశారు.ఈ ఆపరేష న్‌లో పిసి,పి.దుర్గా ప్రసాద్ డి.దీపక్ లు పాల్గొన్నారు.

### ఘనంగా మే డే ఉత్సవాలు



**రామకృష్ణాపూర్, మే 1(ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను పురస్కరించుకుని సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్‌లో గురువారం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా మైన్స్ డిపార్ట్‌మెంట్‌లో ఎర్రజెండా ఆవిష్కరించిన అనంతరం సీపీఐ పార్టీ కార్యాలయం, రైల్వే స్టేషన్, రామాలయం, సువర్ బజార్, రాజీవ్ చౌక్, పలు బస్తీలలో జెండాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చికాగో అమరవీరుల త్యాగాల ఫలితంగానే కార్మికులు 8 గంటల పని దినంతో సహా అనేక హక్కులు సాధించుకున్నారని గుర్తుచేశారు. అయితే కేంద్రంలోని మోదీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించి కార్మికుల హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. ఈ కోడ్‌లు రద్దయ్యే వరకు ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి ఎండీ అక్బర్ అలీ, ఉపాధ్యక్షులు ఇప్పకాయల లింగయ్య, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మిట్టపెల్లి సరిత, పట్టణ కార్యదర్శి మిట్టపెల్లి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు పౌల్, పెరక సంపత్, నక్క వెంకటస్వామి, సీపీఐ నాయకులు గాజుల మణెమ్మ, ఎరవేన రవి, ముటుకుల రాజు, ఏఐటీయూసీ నాయకులు హరి, ముకుందు రెడ్డి, గోవిందుల రమేష్, గిరి, సిద్ధం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు అందుకున్న వై. రమేష్



**మంచిర్యాల, 1, మే (ప్రజా జ్యోతి):** మంచిర్యాల ఏటీసీ--ఐటీఐ ప్రిన్సిపల్ వై. రమేష్ విద్యారంగం లో విశిష్ట సేవలు, సమాజ సేవ పట్ల అంకితభావంతో ప్రతిష్టాత్మక "ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు"ను అందుకున్నారు. ఈ అవార్డు అందుకోవడం పట్ల విద్యాసంస్థలో హర్షం వ్యక్తమవుతోంది.మేడే సందర్భంగా శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుల చేతుల మీదుగా ఆయనకు అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రయ్య, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ పాల్గొన్నారు.విద్యార్థుల అభివృద్ధి, విద్యా రంగ పురోగతి, క్రమశిక్షణ, సేవాభావంతో కూడిన నాయకత్వం ఈ గౌరవానికి కారణమయ్యాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఆయన మార్గదర్శకత్వంలో పనిచేయడం తమకు గర్వకారణమని సహచరులు, సిబ్బంది సంతోషాన్ని వ్యక్తం చేశారు.నిరంతర శ్రమ, అంకితభావంతో సంస్థకు విశిష్ట గుర్తింపు తీసుకువచ్చిన ప్రిన్సిపల్ వై. రమేష్‌కు ఈ సందర్భంగా హృదయపూర్వక అభినందనలు వెల్లువెత్తుతు న్నాయి. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించి, అనేక మందికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు

## సోలార్ లైన్ షార్ట్ సర్క్యూట్ తో మామిడి తోట దగ్ధం.....

**మామిడి చెట్లు మరియు టేకు చెట్లు దగ్నం రైతుకు లక్షలలో ఆస్తి నష్టం.**



**తాండూర్ మే 1 ప్రజాజ్యోతి** తాండూర్ మండల పరిధిలోని చౌటపల్లి శివారులో గల ఎండి ఈసా కు చెందిన సర్వేనెంబర్ 110/1 రెండు ఎకరాల మామిడి తోట శుక్రవారం 12:30 గంటలకు సోలార్ ప్లాంట్ కరెంట్ సర్వర్ ఫరా లైన్ వద్ద షార్ట్ సర్క్యూట్ కావడంతో చెలరేగిన నిపికలు మామిడి తోటలో పడి మామిడి తోట తో పాటు200 మామిడి చెట్లు అందులో గల 145. టేకు చెట్లు కూడా కాళీ బుడదయ్యాయి దీంతో మామిడి తోటలో గల మామిడి కాయలు మరియు టేకు చెట్లు కాలడం తో లక్షలలో ఆస్తి నష్టం జరిగినట్లు రైతు రైతు తెలుపుతున్నారు విషయం సోలార్ సిబ్బందికి తెలియజేయగా ఎలాంటి స్పందన లేకుండా ఉండడంతో ఆస్తి నష్టం జరిగిందని రైతు ఆవేదన తెలుపుతున్నారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలి

**మేడే స్ఫూర్తితో పోరాటం: పీడీఎస్‌యూ**

**ఆసిఫాబాద్‌లో ఘనంగా మేడే వేడుకలు**



**ఆసిఫాబాద్, మే 1:ప్రజా జ్యోతి** లేబర్ కోడ్స్ రద్దుకై మేడే స్ఫూర్తితో పోరాడాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి పిలుపునిచ్చారు. 140వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఆసిఫాబాద్ జనకాపూర్‌లో సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి అధ్యక్షతన నాయకులు రాపెల్లి రాజన్న, శ్రీనివాస్ జెండాలు ఎగురవేశారు.తిరుపతి మాట్లాడుతూ 1886లో చికాగో కార్మికుల బలిదానాల ఫలితమే 8 గంటల పని దినమని గుర్తు చేశారు. కనీస వేతనం రూ.30 వేలు, భద్రత, కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కోసం పోరాడాలన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లతో కార్మికుల హక్కులు హరించబడుతున్నాయని, పని గంటలను 12 గంటలకు పెంచారని ఆరోపించారు. కార్పొరేట్ల కోసం కార్మికులను బానిసలుగా మార్చే కుట్ర జరుగుతోందని, కోడ్స్ రద్దుకై ఉద్యమించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు షేక్ బాబా, ఖానాజీ వీరన్న, పీడీఎస్‌యూ నాయకులు బొరే కళ్యాణ్, జాడి విలాస్, అయ్యూబ్ ఖాన్, సమీర్, తరుణ్, కార్మికులు వసీం, అఖిల్, శంకర్, శ్రావణ్, జమీర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణహిత నదిపై బరాజ్ నిర్మాణ ప్రాంతాన్ని ఎమ్మెల్సీ దండే విట్టల్

**ఎస్పీ నీతిక పంత్, అదనపు కలెక్టర్ డేవిడ్ కాగజ్నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల**

**ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె హరిత**



**మే 1, సిర్పూర్ (టి) నియోజ కవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జక వర్గంలోని కౌటాల మండలం తుమ్మిడి హేట్టి గ్రామం వద్ద ప్రాణహిత నదిపై బరాజ్ నిర్మాణ ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ కె హరిత పరిశీలించా రు. జిల్లా కలెక్టర్ తో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ దండే విటల్, జిల్లా ఎస్పీ నీతిక, అదనపు కలెక్టర్ డేవిడ్, కాగజ్నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ కె. హరిత సందర్శించారు.బరాజ్ నిర్మాణం ద్వారా ఎన్ని టియంసిల నీరు లబ్యమవుతుందని,ఎన్ని ఎకరాలకు సాగు నీరు అందించవచ్చని,ఎన్ని ఎకరాల భూమి ముంపు నకు గురౌతుంద ని ఇరిగేషన్ శాఖ అధికారు లతో జిల్లా కలెక్టర్ కె. హరిత అడిగి తెలుసు కున్నారు.అనంతరం కలెక్టర్ హరిత మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర ముఖ్య మంత్రి , నీటి పారుదల శాఖ మంత్రి , ఇతర మంత్రులు, నీటి పారుదల శాఖ ఉన్నత అధికారులు, నిపుణులు బరాజ్ నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించనున్నారని ఆ దిశగా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమములో కాగజ్ నగర్ డిఎస్పి వహిదుద్దిన్, కాగజ్ నగర్ మార్కెట్ కమిటి చైర్మన్ సుద్దాల దేవయ్య, తహసిల్దార్ ప్రమోద్, ఎంపిడి.ఓ ప్రసాద్, నీటిపారుదల శాఖ అధికారులు,స్థానికులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.ం

## బదిలీపై వెళ్తున్న డీఎఫ్ఓ నీరజ్ కుమార్ టిబ్రేవాల్ ను పుష్ప గుచ్ఛం అందించి శాలువతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికిన ఎమ్మెల్యే లు కోవాలక్ష్మి, పాల్వాయి హరీష్ రావు, ఎమ్మెల్సీ దండే విట్టల్



**మే 1, సిర్పూర్ (టి) నియోజక వర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** ?కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అటవీశాఖ అధికారి (డీఎఫ్ఓ) నీరజ్ టిబ్రేవాల్ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో తన విధులను పారదర్శకత,జవాబుదారీ తనంతో అంకితభావంతో సేవలందించి,బదిలీపై వెళ్తున్న సందర్భంలో వారిని పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించి సత్కారించిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి,సిర్పూర్ (టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ దండేవిటల్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ.... ఎక్కడ విధులు నిర్వహించిన నిరుపేదలకు అండగా, సామాన్య మానవునికి తోడుగా, మధ్యతరగతి వారికి ధైర్యంగా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలతో మమేకమై ప్రజల కొరకు పారదర్శకత ప్రదర్శించి నిస్వార్ధంగా సేవలు అందించాలని సూచించారు.

## మొక్కజొన్న పంట నష్టం.



**దండేపల్లి, మే1(ప్రజాజ్యోతి)** మండలంని అల్లీపూర్ గ్రామానికి చెందిన ఈర్ల సత్తయ్యకు చెందిన మొక్కజొన్న పంటకు ప్రమాద వశాత్తు నిప్పు అంటుకోవడంతో పంట నష్టం జరిగింది. సుమారుగా పది క్వింటాల మేరకు మొక్కజొన్న, సాగునీటి పైపులు కాలి బూడిద అయినట్లు బాధితుడు వాపోయాడు. జన్నారం అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వచ్చి మంటలు అదుపు చేశారు. తనను ప్రభుత్వం అదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

## ఆసిఫాబాద్ జిల్లాలో విద్యుత్ భద్రతా వారోత్సవాలు ప్రారంభం

**మే 7 వరకు అవగాహన కార్యక్రమాలు**

**వాల్‌పోస్టర్లు ఆవిష్కరించిన కలెక్టర్ హరిత**



**ఆసిఫాబాద్, మే 1:ప్రజా జ్యోతి** కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో విద్యుత్ వినియోగంలో భద్రతపై అవగాహన పెంపొందించేందుకు మే 1 నుంచి 7 వరకు విద్యుత్ భద్రతా వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు టీజీఎన్‌పీడీసీఎల్ అధికారులు తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కె.హరిత, డీఆర్‌ఓ లోకేశ్వర్ రావు, ఎస్‌ఈ ఆపరేషన్ సర్కిల్ ఉత్తమ్ జాడే సంయుక్తంగా వాల్ పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేసి వారోత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ హరిత మాట్లాడుతూ విద్యుత్ భద్రతపై వినియోగదారులు, రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి అధికారిక సమావేశంలో విద్యుత్ భద్రత అంశాన్ని చేర్చాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలను 'జీరో స్థాయికి' తీసుకురావడమే లక్ష్యమని స్పష్టం చేశారు. నిర్లక్ష్యం, అజాగ్రత్త వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని, సేఫ్టీ నియమాలు పాటిస్తే నివారించవచ్చని పేర్కొన్నారు.వారోత్సవాల్లో భాగంగా విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రణాళికలు, అత్యవసర వైద్య విధానాలపై అవగాహన, గ్రామాలు, వ్యవసాయ క్షేత్రాల్లో సర్వేలు, మీటర్లు, సర్వీస్ వైర్లు, స్విచ్ బోర్డుల తనిఖీలు, ప్రమాద బాధితులను రక్షించే విధానాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు.ప్రజలకు సూచనలు: విద్యుత్ తీగలను తాకరాదు, ప్రమాద సూచనలు కనిపిస్తే అధికారులకు సమాచారం ఇవ్వాలి, మోటార్ స్టార్టర్ వద్ద సరైన ఇన్సులేషన్ ఏర్పాటు చేయాలి, తడి నేలపై నిలబడి స్విచ్ ఆన్ చేయరాదు, విద్యుత్ లైన్ల సమీపంలో లోహ పరికరాల వాడకంలో జాగ్రత్త వహించాలి.గ్రామాలు, పట్టణాల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించి ప్రాథమిక చికిత్సపై మార్గదర్శనం చేస్తున్నారు. పంగిన స్తంభాలు, పాత వైర్లను గుర్తించి మరమ్మతులు చేపడుతున్నారు. ఎలాంటి విద్యుత్ సమస్యలున్నా టోల్ ఫ్రీ నంబర్ 1912కు కాల్ చేయాలని అధికారులు కోరారు.

# సిర్పూర్(టి)మండల కేంద్రానికి చెందిన మొహమ్మద్ ఇస్మాయిల్ రేషన్ డీలర్ కుమార్తె

### జెడ్పీఎస్హెచ్ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియం 10.వ తరగతి ఫలితాల్లో

### బంజనం సృష్టించి ఉత్తమ ప్రతిభ కనబరిచి 537 మార్కులతో స్కూల్ టాపర్ గా నిలిచిన మాదిహా భాను:




**మే 1,సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్(టి)మండల కేంద్రానికి చెందిన మొహమ్మద్ ఇస్మాయిల్ రేషన్ డీలర్ కుమార్తె, నష్రా భాను పదో తరగతి లో ఇంగ్లీష్ మీడియం మాధ్యమం నుండి చదువుకుంటూ పబ్లిక్ పరీక్షలో పాల్గొని ప్రస్తుతం వెలువడిన ఫలితాల్లో413 మార్కులతో ఉత్తీర్ణత సాధించగా 2వ కుమార్తె మదీహా భాను మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఉర్దూ మీడియం మాధ్యమంతో పదో తరగతి విద్యను అభ్యసిస్తూ చదువులో బ్రిలియంట్ విద్యార్థి గా ఉపాధ్యాయులతో తోటి విద్యార్థులతో తనకంటూ ఒక ప్రత్యేకత స్థానం సంపాదించి చురుకుగా విద్యార్థి దశ ప్రతి కార్యక్ర మంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపా దించి అందరి మన్ననాలు పొందుతూ పదో తరగతి విద్యను అభ్యసిస్తూ పదో తరగతి ముగింపు పరీక్ష లు రాశారు.నిన్న వెలువ డిన 10వ.తరగతి ఫలితా ల్లో ప్రభంజనం సృష్టించి ఉత్తమ ప్రతిభ కనబరిచి 537 మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా నిలిచా రు.అందరినీ ఆశ్చర్య పరి చారు.సాధారణ కుటుం బానికి చెందిన మదిహా భాను ప్రభుత్వ పాఠశాల లోనే చదువుకుంటూ ఈ స్థాయి విజయాన్ని కైవా సం చేసుకోవడం విశేషం పరిమిత వనరుల మధ్య కూడా పట్టుదలతో చదివి లక్ష్యాన్ని చేరుకోవచ్చని ఆమె తన ఫలితంతో నిరూపించారు. ప్రతిరోజూ క్రమశిక్షణతో చదువు కోవడం ఉపాధ్యాయులు చెప్పిన సూచనలను తూచా తప్పకుండా పాటిస్తూ ఉత్తీర్ణత సాధించడం తన విజయానికి ప్రధాన కారణాలని మదీహా భాను తెలిపారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సా హం లేకపోతే ఈ స్థాయి విజయాన్ని సాధించడం సాధ్యం కాదని ఆమె భావోద్వేగంగా చెప్పారు. ఈ విజయం తన తల్లి దండ్రుల, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో సాధ్యమైం దని ఆమె తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత విద్యాభ్యాసించి మంచి స్థానంలో ఉండి వైద్యురా లిగా సమాజానికి సేవ చేయడమే తన ముఖ్య లక్ష్యమని అన్నారు. ఈ కలను నెరవేర్చడానికి కూడా తల్లిదండ్రుల,ఉపాధ్యాయుల ప్రోత్సాహం అత్యవసర మని అన్నారు మదీహ సాధించిన ఘన విజయంపై పాఠశాల ప్రధా నోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు మండల వాసులు ఆనందం వ్యక్తం చేశారు. ఆమె కృషి ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు మదిహాభానుకు వారి తల్లి దండ్రులకు మండల వాసు లుశుభాకాంక్షలు తెలిపా రు.చిన్న వయసులోనే మదిహాభాను అత్యుత్త మ ప్రతిభ కనబరిచి10.వ తరగతిలో 537 మార్కు లు సాధించి ప్రభంజనం దసృష్టించి స్కూల్ టాపర్ గా నిలవడంతో వారి ఇంట్లో ఆనంద చాయలు హద్దులు లేకుండా మిన్నం టాయి. కాలనీవాసులతో పాటు మండలవాసులు బంధుమిత్రులు,చుట్టాలు వంశస్థులు, హర్షం వ్యక్తం చేస్తూ మదిహా భాను కు అభినందించారు.శుభా కాంక్షలు తెలిపారు. రాను న్న రోజులు ఉన్నత చదు వులు అభ్యాసించి మంచి స్థానంలో నిలవాలని ఆకాంక్షిస్తూ అల్లాతో ప్రార్థించారు.గ్రామస్థులు, తోటి విద్యార్థులు కూడా మదీహాభాను,అశ్రాభాను లను ప్రశంసిస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కూడా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని మరోసారి రుజువు చేశారని కొనియాడారు.ఈ విజయంతో సిర్పూర్ (టి) మండలం గర్వంగా పడుతుందని చదువు కున్న పాఠశాలకు పుట్టిన మండలానికి తల్లిదండ్రు లకు వీరు ఉన్నత పేరు ప్రఖ్యాతలు తీసుకురావడంతో సిర్పూర్(టి) మండలం గర్వపడుతోంది. మదిహా భాను, అష్ర భాను భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి తన లక్ష్యాన్ని చేరుకోవాలని ప్రతి ఒక్కరూ ఆకాంక్షి స్తున్నారు.

# అసంపూర్తి వంతెనలు, రోడ్డుపై ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు

**ఎన్‌హెచ్ఆర్‌సీ నేత ఫిర్యాదుతో కదలిక**

**కెరమెరి మండల రోడ్లపై ఎస్టీ కమిషన్ ఫోకస్**



**ఆసిఫాబాద్ మే 1:** ప్రజా జ్యోతి కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని అసంపూర్తి వంతెనలు, బీటీ రోడ్డు సమస్యపై జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు అందింది. ఎన్‌హెచ్ఆర్‌సీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ శుక్రవారం హైదరాబాద్‌లో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. పరండోలిలోని అనర్పల్లి, లక్మాపూర్ గ్రామాల వద్ద వంతెనలు అసంపూర్తిగా నిలిచిపోయాయని, పరండోలి నుంచి ఉమ్రి క్రాస్ రోడ్ వరకు బీటీ రోడ్డు అధ్వానంగా ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ నేపథ్యంలో ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ త్వరలోనే సంబంధిత గ్రామాలను సందర్శించి సమస్యలను పరిశీలించి నివేదిక తయారు చేయనున్నట్లు సమాచారం. 30 రోజుల్లోగా జిల్లా కలెక్టర్, పంచాయతీరాజ్ శాఖ, అటవీ శాఖలకు కమిషన్ నుంచి నోటీసులు జారీ అయ్యే అవకాశం ఉందని రాథోడ్ రమేష్ తెలిపారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కమిషన్ ఆదేశించే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లతో పేదలకు భరోసా

**వాంకిడిలో ఇంటిని ప్రారంభించిన కాంగ్రెస్ నేత**

**కాంగ్రెస్ హయాంలోనే పేదల సొంతింటి కల**

**రాంనగర్‌లో ఘనంగా గృహప్రవేశం**

**రేవంత్ సర్కార్‌లో ఇందిరమ్మ ఇండ్ల జాతర**

**శశికళ ఇంటిని ప్రారంభించిన గుర్నూలే నారాయణ**



**ఆసిఫాబాద్ మే 1 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే పేదల సొంతింటి కల నెరవేరుతుందని వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్నూలే నారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రాంనగర్‌లో ఇందిరమ్మ లబ్ధిదారు లోనరే శశికళకు మంజూరైన నూతన ఇంటిని ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడు తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేదల సొంతింటి కల సాకారమవుతోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని అన్నారు.కార్యక్రమంలో రాంనగర్ 10వ వార్డు సభ్యురాలు మండోకర్ తుర్సుబాయ్, ఓబీసీ సెల్ అధ్యక్షుడు జాబోరే గణేష్, పట్టణ అధ్యక్షుడు మండోకర్ అనిల్, కాంగ్రెస్ నాయకులు మండోకర్ మల్లయ్య, చునర్కర్ శివాజీ, ధర్మ, గ్రామ పెద్దలు, మహిళలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పద్మ నాయక్ ఫంక్షన్ హాల్‌లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ




**మంచిర్యాల, 1 మే (ప్రజా జ్యోతి):**మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు.మంచిర్యాల నియోజక వర్గంలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాలేజీ రోడ్డులో ఉన్న పద్మ నాయక్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మరియు హాజీపూర్ మండలానికి చెందిన 349 మంది లబ్ధిదారులకు రూ.3 కోట్ల 49 లక్షల 40 వేల 484 విలువైన చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, మంచిర్యాల నియోజకవర్గానికి చెందిన మొత్తం 725 మంది లబ్ధిదారులకు రూ.7 కోట్ల 25 లక్షల 84 వేల 100 విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం పేద కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు ఈ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య–మహేష్, కార్పొరేటర్లు, కో–ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పెంబి మండల కేంద్రంలో రైతులను పరామర్శించనున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ (పెంబి ) మే 1( ప్రజా జ్యోతి)**పెంబి మండల కేంద్రంలో ఇటీవల అగ్నిప్రమాదంలో మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులను శనివారం ఉదయం ఖానాపూర్ శాసనసభ్యులు వెడమ బొజ్జుపట్టల్ సందర్శించనున్నట్లు పెంబి సర్పంచ్ స్వామి మండల అధికారులు ప్రకటనలో తెలిపారు ఇప్పటికే సంబంధిత అధికారులు తో పాటు జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రి సైతం నష్టపరిహారంపై ఆరా తీసిన పరిస్థితి దృశ్య ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సైతం రైతుల్ని ఓదార్చి నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోబోతున్నట్లు తెలిసింది

## ప్రాజెక్ట్ అధికారికి శుభాకాంక్షలు తెలియజేసిన జీసీసీ డి ఎం ఉద్యోగులు



**ఉట్నూర్, మే 1( ప్రజాజ్యోతి )** ఉట్నూర్ ఐటీడీఏ నూతన ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు చేపట్టిన మంద మకరంద్‌కు శుక్రవారం గిరిజన సహకార సంస్థ డివిజనల్ మేనేజర్ గుడిమల్ల సందీప్ కుమార్ ఆధ్వర్యంలో డివిజన్ ఉద్యోగులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ జీసీసీ సంస్థ అభివృద్ధి కి సహకరిస్తానని, సిబ్బంది క్షేత్ర స్థాయి లో బాధ్యతగా పని చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో జీసీసీ డివిజనల్ మేనేజర్ గుడిమల్ల సందీప్ కుమార్, సీనియర్ మేనేజర్లు సంతోష్ కుమార్,తారాచంద్, మేనేజర్లు రమేష్, ఇస్తారి, లక్ష్మణ్ సిబ్బంది లింబారావు, గోవింద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కచికంటి లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సదస్సు





**ఆదిలాబాద్ టౌన్, మే 01 ( ప్రజా జ్యోతి )** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన 99 రోజుల్లో భాగంగా ఆదిలాబాద్ మండలం కచికంటి గ్రామం లో గురువారం ముఖ్య అతిథి గా యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఎ హెచ్ టి యు) ఆఫీసర్ జోగేందర్ సింగ్ హాజరయ్యారు. గ్రామపంచాయతీలో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతు మానవ అక్రమ రవాణా, మహిళ భద్రత రక్షణ లింగ సమానత్వం, గృహింస మహిళలు పనిచేస్తున్న ప్రదేశంలో లైంగిక వేధింపులకు గురి చేస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలి. అలాగే బాల్య వివాహాలు చేయడం నేరం, చిన్న పిల్లలను పనిలో పెట్టకూడదు అనే అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుర్ర దత్తు, ఉప సర్పంచ్ ముస్కు రాజు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులపై దాడిని తిప్పికొడదాం

**మేడే స్ఫూర్తితో లేబర్ కోడ్స్‌పై పోరాటం: సీఐటీయూ**

**ఆసిఫాబాద్‌లో జెండా ఆవిష్కరణ**



**ఆసిఫాబాద్, మే 1: ప్రజా జ్యోతి** కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌ల రద్దుకై ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్ పిలుపునిచ్చారు. 140వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఆసిఫాబాద్‌లోని సీఐటీయూ కార్యాలయం, మున్సిపల్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ జరిగింది. రాజేందర్ మాట్లాడుతూ మేడే కార్మిక ఐక్యతకు ప్రతీక అని, 1886 చికాగో పోరాటం ఫలితంగానే 8 గంటల పనిదినం వచ్చిందన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం 4 లేబర్ కోడ్‌ల పేరుతో శతాబ్ద కాలం పోరాడి సాధించుకున్న హక్కులను హరించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, మున్సిపల్, విద్యుత్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, భవన నిర్మాణ కార్మికులు పోరాటాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను అడ్డుకోవాలని, రాజ్యాంగ పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలని కోరారు. కార్యక్రమంలో దినకర్, కార్తీక్, తిరుపతి, శ్రీకాంత్, బాలకిషన్, కమలాకర్, రాజయ్య, సమ్మయ్య, పద్మ, శ్రీలక్ష్మి, రమ, నైతం రాజు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల ను అకస్మికంగా తనిఖీ చేసి అల్పహారము అందజేసి

**మేడే సందర్భంగా కూలిలను సన్మానించిన జిల్లా కలెక్టర్ కె. హరిత**



**మే 1 సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతి నిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) గ్రామ పంచాయతీ పరిధి లో ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె. హరిత ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి, మేడే సందర్భం గా ఉపాధిహామీ కూలీల ను సన్మానించారు. ఉపాధి హామీ కూలీల కోసం గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసిన ఆల్పాహారము ఉపాధి హామీ కూలీలకు అందజేశారు. ఉదయము పూట ఉపాధి పనులకు త్వరగా రావాలని ఎండ కాక ముందే కొలతల ప్రకారం పనులు పూర్తి చేసి వెళ్ళాలని సూచించారు. ఈ కార్య క్రమంలో డిఆర్డిఓ దత్తరావు, ఎంపీడీఓ సత్యనారయణ, ఎంపీఓ వినోద్ కుమార్, ఏపీఓ చంద్రయ్య, ఐకెపి ఎపిఎం మహేష్,సర్పంచ్ ఒడ్డేటి నాగమణి, పంచాయతీ సెక్రటరీ తిరుపతి, ఈసీ రజనీ కాంత్,టిఏ శ్రీనివాస్ ఎఫ్ఏ రాజేశ్వేర్, వార్డు సభ్యులు మచ్చ సుజాత గణేష్, బోర్కుట్ మోహన్ నాయకులు ఒడ్డేటి నాన య్య, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బుద్ధుని బాటలో నడవాలి

**అంబేద్కర్ నగర్‌లో 2570వ బుద్ధ జయంతి వేడుకలు**

**శాంతి, అహింస మార్గాలను గుర్తుచేసిన వక్తలు**



**ఆసిఫాబాద్ మే 1: ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లోని రాజంపేట గ్రామ పంచాయతీ అంబేద్కర్ నగర్‌లో గౌతమ బుద్ధుని 2570వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. స్థానికులు బుద్ధుని చిత్రపటానికి పూలమాలలు వేసి భక్తిపూర్వకంగా నివాళులర్పించారు. సెంటర్ కమిటీ అధ్యక్షుడు మసాదే ప్రశాంత్ మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి, కరుణ, అహింసను బోధించిన మహాత్ముడు బుద్ధుడని అన్నారు. ఆయన బోధనలు నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు జాడి మల్లయ్య, జాడి లహను, చంద్రి లక్ష్మణ్, చాపిడి దీపక్ కుమార్ పాల్గొన్నారు. చిన్నారులకు మిఠాయిలు పంచి, ప్రపంచ శాంతి కోసం ప్రార్థనలు చేశారు. గ్రామస్తులు, యువత, మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## బాల భరోసా కార్యక్రమం ద్వారా చిన్నారుల అనారోగ్య సమస్యలకు పరిష్కారం

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 1 ,( ప్రజాజ్యోతి ).** శారీరక ఎదుగుదల ఉన్న చిన్నారుల అనారోగ్య సమస్యల పరిష్కారం కోసం బాల భరోసా కార్యక్రమం ఎంతో మేలు చేస్తుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో, "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన బాల భరోసా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎదుగుదల నెమ్మదిగా ఉన్న చిన్నారుల ఆరోగ్య ఉన్నతికి బాల భరోసా కార్యక్రమం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ బాల భరోసా కార్యక్రమంలో భాగంగా అంగన్వాడిలలో చేరిన విద్యార్థుల్లో ఎదుగుదల లోపాలు గుర్తించిన వారిని బాల భరోసా కేంద్రాల్లో చేర్పించడం జరుగుతుందని చెప్పారు. ఇక్కడ వారికి అవసరమైన ప్రత్యేక వైద్య సేవలు అందించడం ద్వారా వారికి స్వాంతన కలుగుతుందన్నారు. అలాగే, ఒకవేళ ప్రత్యేక ఉత్తమ వైద్య సేవలు అవసరమైతే వారికి, పై ఆసుపత్రులలో వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. చిన్నారుల్లో అనారోగ్య సమస్యలు, ఎదుగుదల లోపాలు తొందరగా గుర్తించగలిగితే త్వరితగతిన ఆరోగ్యవంతులుగా అవ్వగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, సంక్షేమ అధికారి వినూత్న, ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, ఆర్ఎంఓ రమేష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మేడే సందర్భంగా ఖానాపూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం



ఖానాపూర్, మే 1 (ప్రజా జ్యోతి) ఖానాపూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు మేడే సందర్భంగా శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ఘనంగా సన్మాన నిర్వహించారు. పట్టణాన్ని శుభ్రంగా ఉంచడంలో వారి సేవలు అమూల్యమని, పట్టణ ప్రజల ఆరోగ్యానికి కార్మికులు చేస్తున్న కృషి ప్రశంసనీయమని న్యాయవాదులు అన్నారు నిత్యం కష్టపడి పని చేసే ఈ కార్మికులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అనితెలిపారు కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం న్యాయవాదులు ఎప్పుడు కార్మికుల వెంట ఉంటామని వాల్ల హక్కులకు భంగం కలిగినప్పుడు ముందు వరుసలో ఉండీ కోసం న్యాయ పోరాటం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మట్టేరి రాజశేఖర్,మాజీ మున్సిపల్ చైర్మన్ న్యాయవాది రాజురా సత్యం న్యాయవాదులు బక్కశెట్టి కిషోర్,వెంకట్ మహేంద్ర వినయ్,షబ్బీర్ పాషా,షేక్ ఖదీర్,రసమల్ల అశోక్ మున్సిపల్ పరిశుద్ధ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాత ఎల్లా పూర్ పంచాయతీలో సర్పంచ్ సొంత ఖర్చులతో 70 మంది కార్మికులకు ఇన్సూరెన్స్ కార్డులు

**మే డే సందర్భంగా జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రాచే అందజేత**
**పాల్గొన్న అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ముత్యంరెడ్డి సర్పంచ్ ప్రశాంత్ రెడ్డి**



ఖానాపూర్ మే 1( ప్రజా జ్యోతి ) పేద కూలీ నాలి చేసుకునే కార్మికుల కుటుంబానికి అండదండగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి సొంత ఖర్చులతో 70 మందికి లేబర్ ఇన్సూరెన్స్ పథకం అందే విధంగా డబ్బులు చెల్లించారు ఈ మేరకు శుక్రవారం మే డే సందర్భంగా జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా చేతుల మీదుగా జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో 70 మందికి ఇన్సూరెన్స్ కార్డులను అందజేశారు జిల్లాలోనే మొట్టమొదటి సర్పంచ్ గా కార్మికుల సంక్షేమం కోసం ఇన్సూరెన్స్ చేయడం ప్రశంసనీయమని కలెక్టర్ ప్రశాంత్ రెడ్డిని కొనియాడారు 70 మంది కార్మికులను సొంత ఖర్చులతో పలు వాహనాల్లో నిర్మల్ కలెక్టరేట్ తీసుకెళ్లి కార్డులు అందజేయడం సంతోషకరమని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ముత్యం రెడ్డి అన్నారు ఈ కార్యక్రమం లో పాత ఎల్లాపూర్ పంచాయతీ వార్డు సభ్యులు వెంకటేష్ గౌడ్ కవిత దండవుల నరసయ్య ఇత్తారి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు తమ గ్రామ పంచాయతీలో ఎక్కువ శాతం పేద కార్మికులు ఉన్నందున ఈ ఇన్సూరెన్స్ పథకాన్ని వాళ్లకు అందజేయాలన్న దృక్పథంతో చేశామని ఐదు సంవత్సరాల పాటు ఈ పథకం వర్తిస్తుందని ప్రమాదంలో చనిపోయిన ప్రమాదంలో అంగవైకల్యం కలిగిన ఈ పథకం ద్వారా కార్మికులకు లాభం కలుగుతుందని గ్రామ అభివృద్ధి తమ ధ్యేయమని సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి అన్నారు

# కార్మికులు తమ వృత్తులలో నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**
**కలెక్టరేట్లో ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం**



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 1 ,( ప్రజాజ్యోతి ).కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం మేడే (అంతర్జాతీయ కార్మిక దినోత్సవం) ఘనంగా నిర్వహించారు.

**ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు.** ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రపంచ అభివృద్ధికి కార్మికులే ఛోదక శక్తి అని అన్నారు. కార్మికులు అందరూ తమ తమ వృత్తులకు సంబంధించి నైపుణ్యాలు పెంపొందించుకోవడం వల్ల, ఉన్నతి సాధించగలుగుతారని వివరించారు. ప్రతి ఒక్కరూ కార్మిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్మికులకు, ప్రభుత్వాలు అమలుపరుస్తున్న పథకాలు పొందాలని చెప్పారు. నైపుణ్యాలు ఉన్న కార్మికులకు విదేశాల్లో మంచి అవకాశాలు ఉన్నాయని.. కార్మికులు తదనుగుణంగా ఆలోచన చేసి అవకాశాలు అందిపుచ్చుకోవాలని వివరించారు. ప్రభుత్వాలు కూడా కార్మికుల్లో నైపుణ్యాలు పెంచేందుకు శిక్షణలు ఇస్తున్నాయని, కార్మికులు వాటిని సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్మిక శాఖ "అచీవ్మెంట్స్, ఆక్టివిటీస్" బుక్ లెట్ ఆవిష్కరించారు. పలువురు కార్మికులకు జ్ఞాపికలు అందించి, శాలువాలతో సత్కరించారు. అనంతరం అధికారులు, కార్మికులు కలెక్టర్ కు జ్ఞాపిక అందించి, శాలువాతో సన్మానించారు. ఈ కార్మికదినోత్సవ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ (కిషోర్) కుమార్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ముత్యం రెడ్డి, కార్మిక శాఖ అధికారి రాజలింగు, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి, కోటిరెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ మండలంలో ఘనంగా 140వ మే డే

**ఐఎఫ్టియు అధ్యక్షులు సునారికారి రాజేష్**



ఖానాపూర్ మే 1 (ప్రజా జ్యోతి )ఖానాపూర్ పట్టణంలో సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమొక్రసీ, భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు ఆధ్వర్యంలలో మండలంలో రంగపేట్, పాత ఎల్లాపూర్ నడుం పల్లె ఎక్స్ రోడ్ సత్తనపల్లి ఖానాపూర్ తదితర గ్రామాలలో మేడే కార్యక్రమాలు శుక్రవారం జరిగాయి ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు సునారికారి రాజేష్ మాట్లాడుతూ చికాగో అమరవీరుల మేడే స్ఫూర్తితో కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోర్స్ రద్దుకై పోరాటం చేయాలని, శ్రమకు తగ్గ వేతనాలు పని పరిస్థితులు మెరుగుదల చేయాలని పని గంటల తగ్గింపుకై కార్మిక వర్గం పోరాడిందని, మే 1,1886న అమెరికాలోని చికాగో లో 8 గంటల పని దినాన్ని డిమాండ్ చేస్తూ కార్మికులు నిరసనలు ఆందోళనలు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికులను ఉరితాడుగా మారిందన్నారు కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ పెన్షన్లు చట్టబద్ధ హక్కులు కూడా లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు తీవ్రంగా నష్టం చేస్తున్నారని ఆరోపించారు. అమెరికా సామ్రాజ్యవాదం ముందు మోకారిల్లే ఈ అన్యాయమైన యుద్ధాన్ని ఖండించని భారత ప్రభుత్వ విధానాలను నిరసించాలని అన్నారు తీవ్రమైన ఎల్పిజి గ్యాస్ సంక్షోభాన్ని పరిష్కరించాలని, పెరుగుతున్న ధరలను నియంత్రించాలని, ఇరాన్ పై అమెరికా సామ్రాజ్యవాద ఇజ్రాయిల్ దురాక్రమణను ఖండించాలని ఐఎఫ్టియు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం లింగన్న, డివిజన్ నాయకులు ఆడేపు గణేష్, మేస్త్రి సంఘం మండల అధ్యక్షుడు ఇస్తారి, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు మల్లక్క,రాదక్క, లక్ష్మి, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు గోనే స్వామి, గూట్ల ప్రసాద్, గోగు శేఖర్, కుడుదుల రాజేష్, మాన్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్పర్సన్ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన కమిషనర్



ఆదిలాబాద్ బ్యూరో,మే 1, (ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ మున్సిపాలిటీకి నూతనంగా విచ్చేసిన మున్సి పల్ కమిషనర్ జగదీష్ గౌడ్ శుక్రవారం మున్సిపల్ చైర్ ప ర్సన్ బండారి అనూష సతీష్ ని వారి కార్యాలయంలో మ ర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ నూతన చైర్ పర్సన్కు మొక్క ను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, ప్రజలకు అందు తున్న మున్సిపల్ సేవలపై ఈ భేటీలో వారు చర్చించారు. పట్టణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు, ప్రజా సమస్యల పరిష్కారానికి పాలకవర్గం, అధికారుల సమన్వ యం ఉండాలని వారు ఇరువురు చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతు శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం



**లక్ష్మణ చంద, మే 1(ప్రజా జ్యోతి)** రైతు శ్రేయస్సు కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు సోం భీమ్ రెడ్డి అన్నారు. లక్ష్మణ చాంద మండల కేంద్రంలోని రాచాపూర్, ధర్మారం, పొట్టపల్లి గ్రామాలలో శుక్రవారం రోజున ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని వారి దగ్గర ప్రతి వరి గింజను కొంటుందని ఆయన అన్నారు. మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే రైతులు తమ వరి ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు అమ్ముకొని లాభం పొందాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కొండ్ర రాంరెడ్డి రాచాపూర్ ధర్మారం పొట్టపల్లి సర్పంచులు మహేష్, ముత్యం, ముఖేష్ మరియు నాయకులు అబ్బడి ప్రతాప్ రెడ్డి, కొండ్ర నరేష్ రెడ్డి, ఓస రాజేశ్వర్, బిట్లింగ్ రజనీకాంత్, సిర్ర లింగన్న, కల్లెడ భూమన్న, ఏపీఎం నారాయణరెడ్డి, డి టి బాబు సింగ్, సిసి సవిత, ఆయా గ్రామాల ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**





నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 1 ,( ప్రజాజ్యోతి ).జిల్లాలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వేసవికాలం త్రాగునీటి సరఫరాపై జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ప్రజలకు అందిస్తున్న త్రాగునీటి గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ కూడా ప్రజలకు త్రాగునీటికి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఎక్కడైనా ప్రజలకు త్రాగునీరు అందించడంలో ఇబ్బందులు ఎదురైతే, అధికారులు వెంటనే స్పందించి, త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని అన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ఎక్కడైనా తాగునీటి సరఫరా పైపులు లీకేజీలు, మరమ్మత్తులు ఉంటే రిపేర్లు చేపట్టాలన్నారు. నీటి ఎద్దడి ఉన్న గ్రామాలలో త్రాగునీరు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సందీప్, డిపిఓ శ్రీనివాస్, జెడ్పి సీఈవో భాగ్యలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తేజపూర్ గ్రామంలో శ్రీరాముడి గుడికి భూమి పూజ



**నేరడిగొండ, మే 01 ప్రజాజ్యోతి:**మండలంలోని తేజపూర్ గ్రామంలో శుక్రవారం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీరామ మందిర నిర్మాణానికి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేద పండితులు రాజు పంతులు హాజరై, శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భూమిపూజ సందర్భంగా నిర్వహించిన హోమాలు, ప్రత్యేక అర్చనలతో గ్రామమంతా రామనామ స్మరణతో మారుమోగింది. ఈ భూమిపూజ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సింగరి వసుంధర నవీన్, గ్రామ పెద్దలు టి. శోభన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో రామాలయ నిర్మాణం జరగడం శుభపరిణామమని, అందరి సహకారంతో ఆలయాన్ని త్వరగా పూర్తి చేస్తామని ఆకాంక్షించారు. భారీగా తరలివచ్చిన గ్రామస్తులు దేవాలయ నిర్మాణానికి అంకురార్పణ జరుగుతున్న వేళ, తేజపూర్ గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు, పురుషులు భక్తిభావంతో ఈ పూజలో పాల్గొని తమవంతు సహకారం అందించారు. గ్రామ అభివృద్ధి కమిటీ.. సభ్యులు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తూ, వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు

## ఘనంగా వీర బ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం



**బోథ్,మే 1 (ప్రజా జ్యోతి)** బోథ్, మండలంలోని కౌట-బి గ్రామంలోని శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో శుక్రవారం వీర బ్రహ్మేంద్ర స్వామి – శ్రీ గోవిందమాంబల కళ్యాణ మహోత్సవంను ఘనంగా నిర్వహించారు. బోథ్ కు చెందిన వేద పండితులు మల్లేష్ ఈ కళ్యాణ మహోత్సవంను నిర్వహించారు. గురువారం రాత్రి స్వామి వారి రథ యాత్రను గ్రామ పుర వీధుల గుండా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. రథ యాత్ర అనంతరం ఆలయంలో మహారాష్ట్ర నుండి వచ్చిన ప్రత్యేక భజన బృందాలు ఆలపించిన గీతాలు అందరిని ఆకట్టుకున్నాయి. మూడు రోజుల పాటు కొనసాగిన రథోత్సవ, కళ్యాణ మహోత్సవ వేడుకలతో గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమాలకు గ్రామానికి చెందిన వారే కాకుండా చుట్టూ పక్క గ్రామాలు, పల్లెల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. కళ్యాణ మహోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. మూడు రోజుల పాటు కొనసాగిన ఈ వేడుకలకు తమ సహాయ సహకారాలను అందించిన వారికి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




**నేరడిగొండ మే 1 ప్రజాజ్యోతి::** రోజురోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, మండల కేంద్రానికి వచ్చే ప్రజలు మరియు ప్రయాణికుల తాగునీటి అవసరాల కోసం నేరడిగొండ గ్రామపంచాయతీ ముందడుగు వేసింది. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చలివేంద్రన్ని సర్పంచ్ ఏలేటి నీలిమ రవీందర్ రెడ్డి రిబ్బన్ కత్తిరించి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. వేసవి తాపం దృష్ట్యా ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే వారు మరియు బాటసారులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోతి గులాబ్ సింగ్, వార్డు సభ్యులు సాబ్లే కవిత సంతోష్ సింగ్, కౌసర్ తోహెద్, పంచాయతీ కార్యదర్శి నర్సారెడ్డి మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## లింగంపల్లి చంద్రయ్యకు దళిత రత్న అవార్డు



**ఉట్నూర్ మే 1 (ప్రజాజ్యోతి )** హైదరాబాదులోని రవీంద్రభారతిలో దళితరత్న అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున రవీంద్రభారతిలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, జ్యోతిరావు పూలే మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఎంతో అట్టహాసంగా దళితరత్న అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం దంతనపల్లి గ్రామానికి చెందిన సీనియర్ దళిత నాయకులు అదిలాబాద్ డిసిసి ఉపాధ్యక్షులు లింగంపల్లి చంద్రయ్యకు దళిత రత్న అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,రాష్ట్ర సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం ఆదేశాలతో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ సిఫారసు మేరకు ఈ అవార్డును మహనీయుల ఉత్సవాల కమిటీ వైస్ చైర్మన్ రోజా రమణి కమిటీ చేతుల మీదుగా అందించారని చంద్రయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలో వివిధ జిల్లాల నుంచి దళిత నాయకులు వచ్చేసి విజయవంతం చేయడం జరిగిందని గత 25 సంవత్సరాల నుంచి దళితుల సమస్యల పక్షాన దళితుల పక్షాన ఎన్నో పోరాటాలు చేసి దళితులను చైతన్యం చేయడం జరిగిందని అంటరానితనం పేదరిక నిర్మూలన అనేక అంశాల మీద ఎన్నో పోరాటాలు చేయడం ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న ఎస్సీల ప్రధానమైన సమస్యల మీద ఎన్నో పోరాటాలు చేయడం జరిగిందని ఈ యొక్క సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వము ఈ మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా చివరి రోజున దళిత రత్న అవార్డుల ప్రధానోత్సవం ముగింపు సందర్భంగా దళితరత్న అవార్డును అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని దళిత రత్న అవార్డు గ్రహీత లింగంపల్లి చంద్రయ్య పేర్కొన్నారు.

## చామనపల్లి గ్రామ వాసి ఐట్ల సుదర్శన్ కు సన్మానం



**లక్ష్మణ చాంద, మే1(ప్రజా జ్యోతి)**లక్ష్మణ చాంద మండల కేంద్రంలోని చామనపల్లి గ్రామానికి చెందిన ఐట్ల సుదర్శన్ కు ఇటీవల తమిళనాడు ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు సోషల్ సర్వీస్ పొలిటికల్ సర్వీస్ అను రంగంపై గౌరవ డాక్టరేట్ పట్టాను అందుకున్న సందర్భంగా శుక్రవారం రోజున మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి సుదర్శన్ కు పూల గుచ్చాన్ని అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ రఘునందన్ రెడ్డి బోరిగం సర్పంచ్ అర్జున్ రెడ్డి వడ్యాల్ తండా సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా ఆధ్వర్యంలో ఖానాపూర్ పట్టణం, గ్రామాల్లో ఘనంగా మేడే దినోత్సవం

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి నందిరామయ్య**



**ఖానాపూర్ మే 1( ప్రజాజ్యోతి )** 140వ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సిపిఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా ఆధ్వర్యంలో ఖానాపూర్ పట్టణంతో పాటు మండలంలోని 20 గ్రామాల్లోను, ఖానాపూర్ పట్టణం ఎన్టీఆర్ చౌక్ లో సిపిఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య జండా ఎగరవేసారు అనంతరం మాట్లాడుతూ చికాగో అమరులు చిందించిన రక్తంతో ఎర్రజెండా మరింత ఎరుపెక్కిందని పెట్టుబడిదారుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన రోజే మేడే అని. పోరాడి ఎనిమిది గంటల పని దినం సాధించుకున్న రోజని, కార్మిక నాయకుల రక్తతర్పణముతో ఎరుపెక్కిన జెండా నే సుత్తి కొడవలి జెండా అని, ఆ పోరాట ఫలితంగానే ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని దినం అమల్లోకి వచ్చిందని, దోపిడీ అణచివేత ఇంకా వివిధ రూపాల్లో కొనసాగుతుందని, మేడే స్ఫూర్తితో దేశ పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఖానాపూర్ పట్టణంలో జరిగిన మేడే కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు జక్కుల రాజన్న, టి యు సి ఐ పట్టణ నాయకుడు అఖి,సీతారాం, నరసయ్య, రవి, గోరెమియ, భీమ్రావు, కిష్టన్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. ఖానాపూర్ మండలంలో జిల్లేడు కుంటలో పార్టీ మండల కార్యదర్శి మడావి అంకుశ్రావు జెండా ఎగరావేశారు ఇందులో మోహన్, చందు, శంభ, బాలు. సత్తెనపల్లిలో జక్కుల రాజన్న, బావపూర్ కే లో బైరి మల్లేష్, కురుమ రాజన్న, కురుమ లింగన్న, భాస్కర్ పాత తర్లపాడు లో పూసం లక్ష్మణ్, మంతు రమేష్, పాత ఎల్లాపూర్ లో అడ్డగడ్డ శంకర్, ముష్కు శంకర్ బీర్ నందిలో కుంచపు ఎల్లయ్య, చిట్యాల రాజన్న, రంగపేట కొత్తగూడెంలో గోన లచ్చన్న, గోనే నారాయణ, మచ్చ కైలాస్, రాజన్న, లింగాల శంకర్, సోమార్పేట్ లో నడిపి అన్న, అను, కొలంగూడలో సోనేరావు, భీమ్రావు, లాల్ దేవునిగూడెంలో భగవంతు రావు, మధు, మారుతి, సుంగు జయిత్తు, సామనపల్లిలో రాజు. అడవి సారంగాపూర్ లింగుగూడ లో లింగు, బీర్సావ్, తదితరులు పాల్గొన్నారు

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**ఉట్నూర్, మే 1 (ప్రజాజ్యోతి )** అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ లో శుక్రవారంమే డే సందర్భంగా ఈరోజు కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేసి, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించిన సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ చిత్రపటాలకు శుక్రవారం ఉట్నూరులో ఆర్టీసీ కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించడానికి ప్రభుత్వం హామీ ఇవ్వడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఈ పాలాభిషేకం కార్యక్రమంలో అదిలాబాద్ ఆర్టిఏ మెంబర్ దూట రాజేశ్వర్, జైనూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బానోత్ జైవంత్ రావ్, ఆర్టీసీ డ్రైవర్ లు రాజన్న. రమాకాంత్ . రాజేశ్వర్ డ్రైవర్ ఆర్టిసి. పరశురాం ఆర్టీసీ డ్రైవర్. కండక్టర్ ప్రసాద్. ఆర్టీసీ కండక్టర్ రాజ్యలక్ష్మి.బిరుదుల లాజర్ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్,ఆత్రం తిరుపతి సర్పంచ్, గోడిసెల్లి రాజేశం,జాదవ్ జగదీష్, మెస్రం భాగ్యలక్ష్మి, మర్సకోల సరస్వతి,ఎస్వీ రెడ్డి,సయ్యద్ ఇక్బాల్, సయ్యద్ నిసార్, కొత్తపెల్లి మహేందర్,అచ్చా దేవానందం, అరకిల్లా పరమేశ్వర్,ఆత్రం రాహుల్, మర్స్ కొల తిరుపతి, గొల్లపల్లి శ్రీనివాస్, కోడి ప్రభాకర్, జాదవ్ రాజేష్, సంతు,అబ్దుల్ ఖైసర్ మొదలగు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**దిలావర్ పూర్ ,మే 1,( ప్రజాజ్యోతి ).**లబ్ధిదారులు, తమకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా దిలావార్పూర్ మండలం సిర్గాపూర్ గ్రామంలో మౌనిక అనే లబ్ధిదారురాలుకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు పూర్తిచేసిన ఇంటి నిర్మాణ పనుల వివరాలు, అయిన ఖర్చు, ప్రభుత్వ మంజూరు చేసిన నిధుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. చివరి దశగా మిగిలి ఉన్న పనులను వెంటనే పూర్తి చేసుకోవాలన్నారు. హౌసింగ్ అధికారులతో మాట్లాడుతూ, ఇంటి నిర్మాణాలు నాణ్యంతంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఇప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఉండాలని పేర్కొన్నారు. సంబంధిత యాప్ లో ఆయా దశల్లో ఇంటి నిర్మాణాల ఫోటోలు నమోదు చేసి, లబ్ధిదారులకు సకాలంలో డబ్బులు అందే విధంగా చూడాలన్నారు.ప్రభుత్వం అందించే ఆయా పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయా లేవో అని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శంకర్, తహసిల్దార్ ఎజాజ్ అహ్మద్, ఎంపీడీవో అరుణ, సర్పంచ్ చైతన్య, హౌసింగ్ అధికారులు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా మే డే వేడుకలు: శ్రామిక శక్తికి వందనం



**సోనాల, మే 1: (ప్రజాజ్యోతి)**సోనాల మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కార్మిక లోకం నేడు 'మే డే'ను ఘనంగా జరుపుకుంది. శ్రామిక శక్తి తమ హక్కుల సాధన కోసం సాగించిన పోరాటాలను గుర్తుచేసుకుంటూ ఎర్రజెండాలు రెపరెపలాడాయి. కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు శంకర్ మే డే జెండాను ఆవిష్కరించారు. కార్మికుల కనీస వేతనాలు, భద్రత, మరియు సంక్షేమ పథకాల అమలు కోసం నినదించారు.ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు మరియు స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థికి సన్మానం..



**సోనాల. మే 1: (ప్రజాజ్యోతి)** సోనాల మండలంలోని పార్డి (కె) గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ చౌహాన్ వినోద్ కుమారుడు చౌహాన్ స్మరణ్ సింగ్ ఉత్తమ ప్రతిభ కనపరచిన సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ అదిలాబాద్ జిల్లా కార్యదర్శి లోలపు పోశెట్టి మాట్లాడుతూ జీవితంలో విద్య ఎంతగానో ఉపయోగపడుతుందని, పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు కష్టపడి చదివించాలన్నారు. ఇటీవల వెలువడిన పదో తరగతి ఫలితాల్లో 600 గాను 574 మార్కుల సాధించి గ్రామం తో పాటు తల్లిదండ్రులకు కూడా మంచి పేరు తేవడం సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు జుశీగాల భోజన్న, సోనాల సర్పంచుల సంఘం అధ్యక్షులు చౌహాన్ వినోద్, చింతల్ బోరి సర్పంచ్ శ్రీరామ్, కాంగ్రెస్ నాయకులు మునేశ్వర్ సోమన్న, భీంరావు పాటిల్, భోజరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ల పంపిణీ



**బోథ్,మే,1 (ప్రజా జ్యోతి)** మండలంలోని నేరడిపల్లి గ్రామంలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేసినట్లుగా సిహెచ్ఓ సౌజన్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిహైడ్రేషన్ నుండి కాపాడడానికి ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. ముఖ్యంగా మండే ఎండల సమయం వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు గ్రామస్తులు తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా పలు రకాల మందులను కూడా అందజేసినట్లుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బోరంచు శ్రీకాంత్ రెడ్డి

## ఉత్కంఠకు తెరదించిన రాష్ట్ర ప్రభుత్వం

### కాంగ్రెస్ పార్టీ లో సర్వత్రా హర్షం




**ఆదిలాబాద్ బ్యూరో, మే 1, (ప్రజా జ్యోతి)** గత రెండేళ్లుగా ఎదురు చూ స్తున్న ఆదిలాబాద్ మార్కెట్ చైర్మన్ గిరిని ప్రభుత్వం భర్తీ చేసింది నిరీక్షణగా ఎదురు చూస్తున్న ఈ చైర్మన్ పదవికి ఎట్టకేలకు ప్రభుత్వం తెరదిం చింది. ఊరిస్తూ ఊరిస్తూ ప్రభు త్వం అదిలాబాద్ మార్కెట్ క మిటీ చైర్మన్ పదవిని ఎట్ట కేలకు ప్రకటించింది. కాంగ్రెస్ పా ర్టీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీ కాంత్ రెడ్డి నీ నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం గతరెండేళ్లుగా ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ పై విస్తృతంగా చర్చించి నిర్ణయం తీసుకుంది. గత రెండేళ్ల విచారించి ఆచితూచి వ్యవహరించి చివరికి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి కి ఆపదవిని కట్టబెట్టింది. మావలకు చెందిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చురుకైన నాయకుడిగా కొనసాగుతూనే రైతుల సమస్యలను తనబుజ స్కందాలపై వేసుకొని ఎప్పటి కప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తూ వాటి సమస్యల పరిష్కారం కోసం తీవ్రంగా ప్ర యత్నించారు. ఒక రైతుగా, రైతు సమస్యలు తెలిసిన నాయకుడిగా, సీనియర్ నాయ కుడిగా ఉన్న బోరంచు శ్రీకాం త్ రెడ్డిని ఆదిలాబాద్ మార్కె ట్ కమిటీ చైర్మన్ గా నియమిస్తూ శు క్రవారం తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బోరంచు శ్రీకాంత్ రెడ్డి కి ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి అప్పట్లో నే అధిష్ఠానం ఖరారు చేసిన ప్పటికీ కొన్ని ఒత్తిడిల కారణంగా దానిని ప్రకటించడం ఆలస్యమైంది. అదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ప్రకటనపై జాప్యం జరగడం వల్ల పోటీ సైతం తీవ్రమైంది దాదాపు ఈ పదవి కోసం సీనియర్ నాయకులు 10 మంది పోటీపడ్డారు తీవ్ర ప్రయత్నాలు సైతం జరిపారు ఎత్తుకు పైఎత్తులు వేశారు. గతంలో ప్రజా జ్యోతి సైతం ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బోరంచు శ్రీకాంత్ రెడ్డి నియామకం దాదాపుగా పూర్తయినట్లు ప్రకటించింది. ప్రజా జ్యోతి ఊహించిన విధంగానే బోరంచి శ్రీకాంత్ రెడ్డిని ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమిస్తూ ఉత్త ర్వులు జారీ చేసింది. దీంతో ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో హర్షం వ్యక్తం అవుతుంది. ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పద విని ఒక రైతు నాయకుడికి ప్ర భుత్వం కట్టబెట్టడం వల్ల సీనియర్ నాయకులకు న్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు భావిస్తున్నారు.

**ప్రభుత్వానికి కృతజ్ఞతలు**

ఒక రైతు బిడ్డగా, క్షేత్ర స్థాయిలో గత రెండు దశాబ్దాలకు పై బడి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త స్థాయినుండి పార్టీ కోసం, ప్రజల కోసం కృషిచేస్తున్న నన్ను గుర్తించి, నాపై ఎంతో నమ్మకం తో ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, రాష్ట్ర వ్య వసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కి, ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకి ప్రభుత్వ సలహాదారు పెద్ది సుదర్శ న్ రెడ్డి కి, రాజ్యసభ సభ్యులు, ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేంనరేందర్ రెడ్డికి, నాకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రైతు వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

## ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక పై రాష్ట్ర మంత్రుల సమీక్ష



**ఆదిలాబాద్ బ్యూరో,మే 1, (ప్రజా జ్యోతి)** "ప్రజాపాలన - ప్రగతి ప్రణా ళిక" కార్యక్రమంలో భాగంగా ఈ నెల 4వ తేదీ నుంచి 9వ తేదీ వరకు రైతు వారోత్సవాలను ఘనంగా నిర్వహించా లని రాష్ట్ర మంత్రులు అధికా రులను ఆదేశించారు. శుక్రవా రం సాయంత్రం రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్ర భుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఇతర ఉన్నతాధి కారులతో కలిసి ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక, రైతు వారోత్స వాలు, వరి ధాన్యం కొనుగోలు, జనగణన స్వీయ నమోదు, నీట్ పరీక్షల నిర్వహణ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ రాజర్షిషా వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతు వారోత్సవాలను విజయవం తంగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రణాళిక ప్రకారం అన్ని కార్యక్ర మాలు నిర్వహించి రైతులు, అధికారులు, ప్రజా ప్రతి నిధులను పెద్ద ఎత్తున భాగ స్వామ్యం చేస్తామని పేర్కొ న్నారు.రేపటి ప్రజాపాలన - ప్ర గతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ స్థాయి సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు వివరించారు. ఉపాధి హామీ పథకం పకడ్బందీగా అమలవుతోందని, కూలీలకు నిరంతరం ఉపాధి కల్పిస్తున్నట్లు చెప్పారు. జన గణనలో భాగంగా సెల్ఫ్ ఎ న్యుమరేషన్ ప్రక్రియను మరిం త వేగవంతం చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కా న్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ చిత్రు, ఎస్పీ సురేందర్ రావు, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, డిఆర్డి ఓ రవీందర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చందునాయక్ తండా లో అగ్ని ప్రమాదంలో దగ్ధమైన మొక్కజొన్న పంట

స్వయంగా మంటలార్పుకున్నా గిరిజన రైతులు

రెండు లక్షలకు పైగా నష్టం



**ఖానాపూర్, మే 1 ( ప్రజా జ్యోతి ) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని చందునాయక్ తండాలో శుక్రవారం సాయంత్రం కౌలు రైతు గుగ్లావత్ సురేష్ అనే గిరిజన చెందిన రెండు ఎకరాల మొక్కజొన్న పంట అగ్నిప్రమాదంలో దగ్ధమైంది పంటను కోసి కుప్ప వేస్తున్న సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు వలన మంటలు చెలరేగి పంట కాలిబూడిదయిందని అన్నారు మంటలు అర్పెందుకు చుట్టూ పక్కల రైతులు తమ తోటలో గల మోటార్లను తెచ్చి బావుల ద్వారా నీళ్లు పోశారు. అయిన మంటలు కంట్రోల్ కాలేదని బాధిత రైతు వాపోయాడు. రెండు ఎకరాలు కౌలు కు తీసుకొని పంట వేసుకున్నానని, చేతికి వచ్చే సమయంలో ఇలా జరిగిందని కన్నీటి పర్యంతం అయ్యా డు. దాదాపు రూ. 2 లక్షలకు పైగా నష్టం జరిగిందని, కరెంట్ తీగలకు మంటలు వచ్చి ఇలా అయిందని, వారం రోజుల్లో పంటను అమ్ముకుని, అప్పులు తీర్చుకుందామని ఆశపడినట్లు రైతు సురేష్ దినంగా చెప్పాడు. సకాలంలో దగ్గర ఉన్న రైతు వచ్చి మంటలు ఆర్పకపోతే పక్క రైతులకు కూడ నష్టం జరిగేదని రైతు నాయకులు నిమ్మానాయక్ తెలిపారు. పేద రైతుకు నష్ట పరిహారం చెల్లించి ప్రజా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# వారం రోజులుగా గాలింపు.. చివరకు శవమై లభ్యం



**నేరడిగొండ, మే 01 (ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామ పంచాయతీ పరిధిలో గల గాజిలి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గత వారం రోజులుగా కనిపించ కుండా పోయిన చిక్రం జగన్నాథ్ వయస్సు (40) సంవత్సరాల యువకుడు శుక్రవారం పొలంలో శవమై కనిపించాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గాజిలి గ్రామానికి చెందిన జగన్నాథ్ వారం రోజుల క్రితం ఇంటి నుండి పొలం పనికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కలిసి చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువుల ఇళ్లలో గాలించినప్పటికీ ఫలితం లేకపోయింది. కాగా, ఈరోజు ఉదయం స్థానిక పొలంలో జగన్నాథ్ మృతదేహాన్ని గుర్తించిన గ్రామస్తులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు.విషయం తెలుసుకున్న నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్ ఖాన్ తన సిబ్బందితో కలిసి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించి, పంచనామా నిర్వహించిన అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. జగన్నాథ్ మృతికి గల కారణాలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. యువకుడి మరణంతో గాజిలి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# అసంపూర్తి పనులకు రూ. 3 కోట్ల నిధులు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**రాంపూర్ గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దు తాం**

**ఎమ్మెల్యే పాయల శంకర్**



**ఆదిలాబాద్ బ్యూరో,మే 1 (ప్రజా జ్యోతి)** ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక లో భాగంగా భోరాజ్ మండలం రాంపూర్ (టి) గ్రామంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షిషా, స్థానిక శాసన సభ్యులు పాయల శంకర్ ముఖ్య అతిథులుగా హాజరై, అర్హులైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వచ్చినవి న్నపాలను పరిశీలించి, ప్రభుత్వ ఆదేశాల మేరకు పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. రాంపూర్ గ్రామంలోని 82 ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే సుమారు 80 లక్షల రూ పాయలు ఖర్చు చేశామని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయడానికి మరో 3 కోట్ల రూపాయల నిధులు అవసరమని, దీనిపై ప్రభుత్వానికి నివేదికలు పంపామని వివరించారు. నిధులు మంజూరైన వెంటనే నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తామని, దీనివల్ల వారు మిగిలిన పనులను పూర్తి చేసుకుని త్వరలోనే గృహ ప్రవేశాలు చేయడానికి వీలవుతుందని భరోసా ఇచ్చారు. పట్టాల పంపిణీతో లబ్ధిదారులకు వారి ఆస్తిపై పూర్తి చట్టబద్ధమైన హక్కు లభించిందని వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాంపూర్ గ్రామాన్ని జిల్లాలోనే ఒక ఆదర్శవంతమైన పంచాయతీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ప్రకటించారు. ఇళ్ల నిర్మాణంలో ఎదురైన సాంకేతి క ఇబ్బందులను తాను అసెం బ్లీ దృష్టికి తీసుకెళ్లానని, ప్రభు త్వం నుండి సానుకూల హామీ లభించిందని గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షే మ పథకాలు అందాలన్నదే ప్ర భుత్వ సంకల్పమని పునరు ద్ఘాటించారు. జిల్లా అభివృద్ధి కోసం అధికారులు, ప్రజాప్రతి నిధులు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మ ల్లెపూల నర్సయ్య, ఆర్డీఓ జగ దీశ్వర్ రావు, హౌసింగ్ నోడల్ అధికారి శంకర్, పంచాయతీ రాజ్ ఈఈ శివరాం, తహసి ల్దార్ రాజేశ్వరి, సర్పంచ్ వెంకటమ్మ, లబ్ధిదారులు, గ్రామస్తులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రిమ్స్ ఆసుపత్రిలో 'లీగల్ అడాప్షన్ హెల్ప్ డెస్క్', 'శిశు సంరక్షణ ఊయల'ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా





**ఆదిలాబాద్ బ్యూరో,మే 1 (ప్రజా జ్యోతి)** మానసిక దివ్యాంగ బాలలకు వైద్య నిపుణుల ద్వారా ప్రత్యే క హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలు ని ర్వహించి, మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణా ళికలో భాగంగా శుక్రవారం జి ల్లా మహిళా శిశు సంక్షేమ అ భివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రిమ్స్ ఆసుపత్రిలోని డైస్ సెం టర్లో 'బాల భరోసా' కార్యక్ర మాన్ని ఆయన ముఖ్య అతిథి గా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, జిల్లాలో గుర్తించిన 0–5 ఏళ్ల లోపు వయస్సు కలి గిన సుమారు 40 మంది శారీ రక, మానసిక ది వ్యాంగ బాల లకు వైద్య నిపుణులు ప్రత్యేక హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వ హించడం జరుగుతుందని తె లిపారు. ఈ పరీక్షల అనంత రం చికిత్స అవసరమైన పిల్ల లకు తగిన వైద్య సేవలు అం దించడమే కాకుండా, ఇక్కడ వీలుపడని కేసులను మెరుగై న వైద్యం కోసం ఉన్నత స్థా యి కేంద్రాలకు రిఫర్ చేయనున్నట్లు వెల్లడించారు. అనంత రం రిమ్స్ ఆసుపత్రిలో నూత నంగా ఏర్పాటు చేసిన 'లీగల్ అడాప్షన్ హెల్ప్ డెస్క్', 'శిశు సంరక్షణ ఊయల'ను కలెక్టర్ ప్రారంభించి కలెక్టర్ మాట్లాడు తూ, పిల్లల దత్తత ప్రక్రియ పూర్తిగా చట్టబద్ధంగా ఉండాలని, సంతానం లేని దంపతులు దత్తత తీసుకోవాలనుకుంటే ఈ హెల్ప్ డెస్క్ ద్వారా అవస రమైన పూర్తి సమాచారాన్ని, మార్గదర్శకాలను పొందవచ్చని సూచించారు. నిబంధనల ప్రకారం సురక్షితంగా పిల్లలను దత్తత తీసుకునేలా తల్లిదం డ్రులకు ఈ కేంద్రం ఎంతో తో డ్పడుతుందని తెలిపారు. పిల్లల ప్రాణరక్షణ కోసం ఏర్పాటు చేసిన 'ఊయల' ప్రాధాన్యతను వివరిస్తూ, ఏదైనా కారణం చేత తల్లిదండ్రులు పి ల్లలను పెంచలేని స్థితిలో ఉం టే వారిని బయట ఎక్కడైనా పారవేయడం లేదా ప్రమాదక ర పరిస్థితుల్లో వదిలివేయడం వంటివి చేయవద్దని కోరారు. అటువంటి పిల్లలను ఈ సుర క్షిత ఊయలలో వదిలి వెళ్లవ చ్చని, తద్వారా ప్రభుత్వం వారిని సంరక్షించి మంచి భవిష్యత్తును కల్పిస్తుందని వివరించారు. భఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, జిల్లా శిశు సంక్షేమ అధికారి మిల్కా, డిహెమ్హెచ్వో నరేందర్ రాథోడ్, డిసిపిఓ రాజేంద్ర ప్ర సాద్, ఆర్బిఎస్కె వైద్యులు రాధిక, ఆనంద్, అంగన్వాడీ సూపర్వైజర్లు, టీచర్లు, సఖి కేంద్రం, చైల్డ్ హెల్ప్లైన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనభర్చిన విద్యార్థులకు సన్మానం

**ప్రిన్సిపాల్ జగతి రెడ్డి**




**దిలావర్ పూర్, మే 1 ,( ప్రజాజ్యోతి ).** స్థానిక గౌతమ్ మాడల్ స్కూల్ లో ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. పాఠశాలకు చెందిన సుంకరి వర్షిణి 600 మార్కులకు గాను 584 మార్కులు సాధించి ప్రతిభ కనబర్చారు. అంతే కాకుండా స్మిధన్ రెడ్డి 575, నెత్రజ్ఞ 569, శ్రినిత్ 561, హరికృష్ణ 561, సాత్విక్ రెడ్డి559, అధ్యా 554 అంతే కాకుండా మిగితా విద్యార్థులు 50% మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ జగతి రెడ్డి తెలిపారు ప్రతి విద్యార్థి మంచిగా చదువు కొని వున్నత స్థాయికి ఎదగాలనీ కోరారు . ఈ సందర్భంగా ప్రతిభ కనభర్చిన విద్యార్థులలో విద్య సంస్థల ఛైర్మన్ యంమ్ వెంకట్ నారాయణ, సి ఇ ఓ భరత్, డైరెక్టర్ శ్రీకాంత్, పాఠశాల జోనల్ డీన్ రాందాస్, అధినందిచారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఇశీచర్జ్ నవీన్, సుదీర్ ఉపాధ్యాయులు బుమేష్ సురేందర్, రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష అభ్యర్థులు నిబం ధనలు పాటించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో,మే 1 (ప్రజా జ్యోతి)** ఈ నెల మే 3వ తేదీన నిర్వహించనున్న నీట్ యూజీ–20 26 పరీక్షకు నిషేధిత వస్తువులను అనుమతించడం జరగదని సంబంధించి జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 7 పరీక్షా కేంద్రాల్లో సుమారు 1700 మంది అభ్యర్థులు హాజరవుతున్న నే పథ్యంలో, పరీక్షను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. విద్యార్థులు ఎన్.టి.ఎ నిబంధనల మేరకు నిషేధిత వస్తువుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, నిబంధనల ఉల్లంఘన జరిగితే కఠిన చ ర్యలు తప్పవని హెచ్చరించారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, బ్లూటూత్, ఇయర్ ఫోన్లు వంటి ఎలక్ట్రానిక్ పరిక రాలతో పాటు ఎలాంటి స్టేష నరీ వస్తువులను (పెన్ డ్రైవ్ లు, కాలిక్యులేటర్లు, ప్యాడ్ లు) అనుమతించబోమని స్ప ష్టం చేశారు. అలాగే వాలెట్లు, హ్యాండ్ బ్యాగులు, బెల్టులు, టోపీలు, చేతి గడియారాలు లోహపు ఆభరణాలను అభ్యర్థులు ధరించకూడదని సూచించారు. కేవలం పార దర్శకమైన నీటి సీసాను మా త్రమే అనుమతిస్తామని, ఆహార పదార్థాలకు అనుమతి లేదని సూచించారు. అభ్యర్థులు తమ వెంట తెచ్చుకునే వ స్తువుల పట్ల కేంద్రాల నిర్వాహ కులు ఎలాంటి బాధ్యత తీసుకోరని, కావున కేంద్రాల వద్ద నిషేధించిన వస్తువులను ఇంటి వద్దే వదిలి రావాలని సూచించారు. ఎవరైనా అభ్యర్థి నిబంధనలకు విరుద్ధంగా వస్తువులతో పట్టుబడితే, వారిని పరీక్షకు అనర్హులుగా ప్రకటించడమే కాకుండా చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పత్రికా ప్రకటన ద్వారా పేర్కొన్నారు.